

ఇంత దారుణమా ?

తిరుపతి లడ్డూలో కల్తీ ఆవు నెయ్యి వాడి భక్తులు మనోభావాలను దెబ్బతీసిన ఘనత జగన్‌కే దక్కుతుందని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ విమర్శించారు. లక్షలాది మంది భక్తుల మనోభావాలను దారుణంగా దెబ్బ తీశారు. దీనికి కారణమైన దోషులను గుర్తించి నడి రోడ్డుపై ఉరి తీయాలని టీడీపీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు మండిపడ్డారు. కోట్లాది మంది హిందువులు ఇష్టపడే వేంకటేశ్వరస్వామి ప్రసాదాన్ని అపవిత్రం చేశారు. ఆ దేవుడు కూడా వైసీపీని, మాజీ సీఎం జగన్‌ను క్షమించబోడని బీజేపీ నేత కె.కృష్ణప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

తిరుమల శ్రీవారి లడ్డూ కల్తీపై ఆగ్రహావేశాలు

- అపచారం చేశారంటూ విరుచుకుపడుతున్న భక్తులు
- తప్పు చేసిన వారిని ఆ దేవుడే శిక్షిస్తాడంటూ కామెంట్లు
- హిందూ ఆలయాలకు రక్షణ లేదు : వీహెచ్‌పీ రాష్ట్ర అధ్యక్షుడు
- తక్షణం చర్యలు తీసుకోవాలి : బీజేపీ జిల్లా అధ్యక్షుడు తాతాజి
- దోషులను నడిరోడ్డుపై ఉరి తీయాలి : గన్ని వీరాంజనేయులు

కమీషన్ల కక్కుర్తితోనే ఇలా..

తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం అపవిత్రంపై విశ్వ హిందూ పరిషత్ తీవ్ర నిరసన వ్యక్తం చేస్తోంది. ఆవు నెయ్యికి బదులు, వివిధ జంతువుల కొవ్వు కలిపిన నెయ్యిని వాడడంతో కోట్లాది మంది భక్తుల మనోభావాలు దెబ్బ



తిన్నాయి. కేవలం కమీషన్ల కోసం కక్కుర్తి పడి ఈ అఘాయిత్యానికి పాల్పడ్డారు. దేవదాయ, ధర్మాదాయ శాఖ వల్ల హిందూ ఆలయాలకు రక్షణ లేదు. కాబట్టి శాఖను రద్దు చేసి హిందూ ధార్మిక మండలికి అప్పగించాలన్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రతిపాదించిన 'సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు' అనేది నెలకొల్పాలనే ప్రతిపాదనను వీహెచ్‌పీ సమర్థిస్తోంది. లడ్డూ అపవిత్రంపై వీహెచ్‌పీ న్యాయపరంగా పోరాటానికి సిద్ధమవుతోంది.

- వబిలిశెట్టి శ్రీవెంకటేశ్వర్లు, వీహెచ్‌పీ రాష్ట్ర అధ్యక్షుడు

(ఏలూరు/భీమవరం టౌన్-ఆంధ్రజ్యోతి ప్రతినిధి):

హిందువుల మనోభావాలకు నిలువుటద్దం తిరుపతి వెంకన్న తియ్యటి లడ్డూ. స్వామి దర్శనానంతరం ప్రతీ ఒక్కరూ అతి పవిత్రంగా భావించి సొంత ప్రాంతాలకు తెచ్చే లడ్డూలో వైసీ పీ నాణ్యత లేని కల్తీ నెయ్యిని ఉపయోగించిందంటూ ల్యాబ్ పరీక్షల్లోను బయటకు వచ్చిన నిజాలు పశ్చిమ గోదావరి జిల్లా వాసులను నివ్వెరపోయేలా చేశాయి. ఈ వ్యవహారమంతా బట్టబయలైన క్షణం నుంచే భక్తులంతా ఆగ్రహంతో ఉన్నారు. వాస్తవానికి ఐదేళ్లుగా సామాన్య భక్తులు తిరుపతి వెంకన్న దర్శనం చేసుకోవడమే అతి కష్టంగా మారి గిలగిలలాడారు. రాజకీయ సిఫార్సులతో వెళ్లే వారంతా క్షణాల్లో దర్శనం ముగించుకోగా సాధారణ భక్తులు అష్టకష్టాలు పడ్డారు. ఒక దశలో తిరుపతి వెంకన్న దర్శనం అదొక ఊహాజనితంగా మారేలా గడిచిన ప్రభుత్వంలో కొందరి పనితీరు స్పష్టంగా కనిపించింది. దూరభారం భరించి దర్శనానికి తరలి వెళ్ళినా గదులు దొరక్క కొందరు, కరువైన సౌకర్యాలతో ఇంకొందరు, ఆఖరుకు లడ్డూలను కావాల్సినన్ని తెచ్చుకోవడానికి అవకాశం



లేక ఉసూరుమన్నారు. వెంకన్న పట్ల జరుగుతున్న అపచారానికి చెంపలేసుకున్నారు. అప్పట్లో నోరు మెదిపే శక్తి లేక పవిత్ర పుణ్యక్షేత్రంలో వివాదాలకు తావు లేకుండా ఎవరంతట వారుగా దర్శనం దొరికితే చాలను కున్నారు. ప్రసాదంగా లడ్డూ దక్కితే అదే పది వేలు అనుకు న్నారు. కాని వైసీపీ సర్కార్ శ్రీవారి లడ్డూనే అపవిత్రం చేసేలా వ్యవహరించిందన్న విషయం ఇప్పుడు బయటపడడంతో అందరూ నివ్వెరపోతున్నారు. ప్రసార మాధ్యమాల్లో వెలువడుతున్న వార్తలను చూసి విస్తుపోతున్నారు. తమ నమ్మకాలను కాలరాసేందుకు ప్రయత్నించారంటూ ఆగ్రహంతో ఊగిపోతు న్నారు. శ్రీవారిపై తమకున్న అపార నమ్మకాన్ని సైతం జగన్ ప్రభుత్వం కాలరాయడంపై మండిపడుతున్నారు. దేవుడి విషయంలో ఎందుకింత నిక్రుష్టంగా వ్యవహరించారు. చేతికం దిన నిధులు నొక్కేశారు. ఆఖరుకు తిరుమల వెంకన్న లడ్డూ విషయంలోను ఇంత అపచారమా.. అంటూ కామెంట్లు చేస్తు న్నారు. ఇలాంటి పరిస్థితులు ఎక్కడా ఉండవని, వైసీపీ మూకల వల్లే ఇది సాధ్యమైందనే భావనే అందరిలోను ఉంది.

> 'తిరుమల శ్రీవారి లడ్డూ తయారీలో కక్కుర్తిపడతారా. పోయేకాలం వచ్చినట్టుంది అందుకనే బరితెగింపు. వెంకన్నతో పెట్టుకుంటే ఏమైపోతారో. ఎందుకిలా ఒకరి ఇష్టాన్ని మరొకరు దెబ్బ తీయాలనుకుంటున్నారా. పైకి నంగనాచి కబుర్లు, లోలోన నికృష్ట చర్యలు. వెంకన్ననే నమ్ముకుని నిత్యం ఆరాధించే కోట్లాది మంది భక్తుల మనోభావాలను పూర్తిగా దెబ్బతీశారు' ఇదీ మహాలక్ష్మి అనే గృహిణి ఆవేదన.

వెంకన్నా.. క్షమించు

తిరుపతి వెంకన్న లడ్డూ తయారీలో అపచారం జరిగిందన్న సమాచారం వెల్లువెత్తగా ఎక్కడికక్కడ మహిళలు సైతం ఈ ఘటనపై శాపనార్థాలు పెడుతున్నారు. వెంకన్నా.. మమ్మల్ని క్షమించు.. ఇలా దౌర్భాగ్యంగా సొమ్ముల కోసం ఎగబడుతున్న వారిని క్షమించవద్దంటూ ఇళ్లల్లో వెంకన్న ఎదుట దీపాలు పెట్టారు. కోట్లాది మంది మనోభావాలను దెబ్బతీసేలా వ్యవహరిం చిందే కాక ఇప్పుడు ఇంకా బొంకుతున్నారని.. జరిగిందేమిటో, చేసిన వారెవరో శిక్షించాల్సింది మరెవరినో వెంకన్న స్వయంగా త్వరలోనే నిర్ధారిస్తారంటూ కటువుగా మాట్లాడుతున్న వారూ లేకపోలేదు. జిల్లాలోని వివిధ పార్టీలకు చెందిన వారు సైతం తీవ్రంగా మండిపడుతున్నారు. తిరుపతి లడ్డూ విషయంలో జరిగిందని ఘోర అపచారమని వీరంతా పూర్తిగా నమ్ముతున్నారు. దీనికంతటికి జగన్ సారథ్యం వహిస్తున్న వైసీపీయే కారణమంటూ ఆగ్రహంతో ఊగిపోతున్న వారి సంఖ్య శుక్రవారం నాటికి మరింత పెరిగింది.

అపచారం.. ఘోర తప్పిదం



కోట్లాది మంది భక్తుల ఇష్టదైవం వేంకటేశ్వరస్వామిని భక్తులకు తిరుమలను దూరం చేయాలనే పన్నాగంతోనే గత ప్రభుత్వం ఈ అపచారానికి ఒడిగట్టింది. దీనిపై వెంటనే పూర్తిస్థాయిలో విచారణ చేసి సంబంధిత అధికారులను, కాంట్రాక్టర్లను కఠినంగా శిక్షించాలి. భక్తుల మనోభావాలను పట్టించుకోకుండా అధికారులు, పాలకమండలి ఘోర తప్పిదం చేసింది. కూటమి ప్రభుత్వం తక్షణం చర్యలు తీసుకోవాలి.

- నార్ని తాతాజీ, బీజేపీ జిల్లా అధ్యక్షుడు

కఠినంగా శిక్షించాలి



ప్రజలు ఎంతో భక్తితో మహా ప్రసాదంగా భావించే తిరుమల శ్రీవారి లడ్డూలో వివిధ జంతువుల కొవ్వును కలిపి అపవిత్రం చేసిన కారకులను కఠినంగా శిక్షించాలి. గత ప్రభుత్వం, పాలక మండలి, అధికారులు ఇష్టం వచ్చినట్లు పవిత్రమైన తిరుమలను నాశనం చేసేలా ప్రయత్నించటం దారుణం. దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలి.

- కాయిత సురేంద్ర, బీజేపీ భీమవరం అధ్యక్షుడు



భీమవరంలో కేకు కట్ చేస్తున్న కేంద్ర మంత్రి వర్మ, ఎమ్మెల్యే అంజిబాబు

వైసీపీ పాలనంతా అరాచకమే

- కేంద్ర మంత్రి వర్మ విమర్శ

భీమవరం టౌన్, సెప్టెంబరు 20 : 'వైసీపీ పాలనంతా అరాచకమే. అన్ని వ్యవస్థలను భ్రష్టు పట్టించింది. రైతులతోపాటు వివిధ వర్గాల ప్రజల జీవితాలతో చెలగాటం ఆడింది. ప్రాజెక్టులను గాలికి వదిలేసింది. కూటమి అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశాం. విపత్తులు వచ్చినా సమర్థవంతంగా ఎదుర్కొన్నాం. అన్నదాతకు అండగా నిలబడ్డాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రజానీకానికి ఉపయోగపడేలా చేస్తున్నాం' అని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ అన్నారు. భీమవరంలో శుక్రవారం 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ 'గత ప్రభుత్వం ఇరవై ఏళ్లయినా అప్పు తీర్చలేని సంక్షోభంలోకి నెట్టేసింది. కుర్చీలను తాకట్టు పెట్టేసింది. ఇంత సంక్షోభంలోను కూటమి ప్రభుత్వం ఎంతో అభివృద్ధి చేస్తుంది. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌లు విజన్ వున్న నాయకులు' అని అన్నారు. 'ఇది మంచి ప్రభుత్వం' కరపత్రాలను విడుదల చేసి కేక్ కట్ చేశారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను అందించారు. మునిసిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, టీడీపీ రాష్ట్ర నాయకులు కోళ్ల నాగేశ్వరరావు, జనసేన పట్టణ అధ్యక్షుడు చెనమల్ల చంద్రశేఖర్, బండి రమేష్‌కుమార్, వబిలిశెట్టి రామకృష్ణ, ఇందుకూరి రామలింగరాజు తదితరులు పాల్గొన్నారు.



ద్వారకా తిరుమల శ్రీవారి ఆలయం వద్ద కురుస్తున్న భారీ వర్షం..

దంచికొట్టిన వర్షం

- మరో అల్పపీడనం.. సార్వాలో రైతులకు ఇబ్బందులు



భీమవరం టౌన్/పెనుగొండ/పెంటపాడు/ ఇరగవరం, సెప్టెంబరు 20:బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడుతుందన్న వాతావరణ శాఖ(ఐఎండీ) హెచ్చరికలు రైతులను కంటి మీద కునుకులేకుండా చేస్తున్నాయి. ఈ నెల 23 నుంచి అల్పపీడన ద్రోణి ఏర్పడి, కోస్తా ప్రాంతంలో 21 నుంచి వర్షాలు కురిసే అవకాశం ఉంది. నిన్న మొన్నటి వరకు ఎండల తీవ్రత విపరీతంగా ఉండగా, శుక్రవారం సాయంత్రం నుంచి వాతావరణంలో ఒక్కసారిగా మార్పులు సంభవించాయి. జిల్లాలోని చాలా ప్రాంతాల్లో ఆకాశం మేఘావృతమై ఈదురుగాలులు వీచాయి. భీమవరం, తణుకు, పెంటపాడు, పెనుగొండ, ఇరగవరం ప్రాంతంలో గంటన్నరకు పైగా వర్షం దంచికొట్టింది. సాయంత్రం పాఠశాలలు, కళాశాలలు విడిచిపెట్టే సమయంలో కావడంతో విద్యార్థులు ఇంటికి చేరుకునేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పలుచోట్ల చెట్ల కొమ్మలు విరిగి, రోడ్లపై చిందరవందరగా పడ్డాయి. రెండు గంటలపాటు విద్యుత్ సరఫరా నిలిపివేశారు. ఇటీవల వరసగా కురిసిన భారీ వర్షాలు, వరదలకు సార్వాలో నాట్లు మునిగిపోయి అనేక మార్లు రైతులు నష్టపోయారు. ఇప్పుడు మళ్లీ అల్పపీడనం హెచ్చరికలు మరింత ఆందోళనకు కారణమవుతున్నాయి. ఉరుములు, మెరుపులతో కుండపోత వర్షంతో ద్వారకాతిరుమలకు వచ్చిన శ్రీవారి భక్తులు ఇబ్బంది పడ్డారు.

పీహెచ్‌సీ వైద్యుల ఆందోళన

భీమవరం టౌన్/ఏలూరు అర్బన్, సెప్టెంబరు 20 : పీజీ వైద్య విద్య అడ్మిషన్లలో ఇన్‌సర్వీస్ కోటా కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల(పీహెచ్‌సీ) వైద్యాధికారులు ఈ నెల 14 నుంచి చేపట్టిన దశలవారీ ఆందోళనను తాజాగా జిల్లాస్థాయికి విస్తరించారు. జీవో 85ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని ఉమ్మడి పశ్చిమ గోదావరిలోని పీహెచ్‌సీల వైద్యాధికారులు శుక్రవారం ఆందోళన కొనసాగించారు. వైద్యులు ఏలూరు డీఎంహెచ్‌వో కార్యాలయం వద్ద కార్యాలయ విధులకు ఆటంకం కలిగిస్తున్నారంటూ అధికారులు ఫిర్యాదు చేశారు. దీంతో అనుమతి లేనందున టెంట్‌లను తొలగించాలని పోలీసుల హెచ్చరికలతో వైద్యాధికారులు నినాదాలతో ప్రదర్శలు నిర్వహించారు. డాక్టర్ల సమ్మె కొనసాగుతుండడంతో పల్లె ప్రాంతాల్లో వైద్యసేవలు స్తంభిస్తున్నట్టు సమాచారం అందుకున్న వైద్య ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. అందుబాటులో వున్న డాక్టర్లను మండలానికి ఒకరు వంతున డిప్యూటేషన్లపై తాత్కాలికంగా విధులు కేటాయించింది. ఏలూరు జిల్లాలో మొత్తం 128 వైద్యాధికారులకు గాను 36 మంది మాత్రమే విధులకు హాజరయ్యారని, మిగతా వారంతా సమ్మెలో ఉన్నట్టు భావిస్తున్నామని డీఎంహెచ్‌వో డాక్టర్ శర్మిష్ట తెలిపారు. పశ్చిమ గోదావరిలోని 34 పీహెచ్‌సీల్లో పనిచేస్తున్న 68 మంది వైద్యులకు గాను 34 మంది హాజరైనట్లు డీఎంహెచ్‌వో డాక్టర్ మహేశ్వరరావు తెలిపారు. మిగిలిన వారు హాజరు కాలేదని అధికారులు తమకు సమాచారం ఇచ్చారని తెలిపారు. పీహెచ్‌సీలో వైద్యులు లేనిచోట్ల అత్యవసర కేసులను ప్రథమ చికిత్స చేసి వారిని 108 వాహనంలో ఏరియా ఆసుపత్రులకు తరలించాలని ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. ఈ సమస్యపై వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్‌తో యూనియన్ నాయకులు చర్చలు జరుపుతున్నారని తెలిపారు.

ఏలూరులో వైద్యాధికారులు చేపట్టిన ధర్నాలో ఏపీ పీహెచ్‌సీల డాక్టర్ల సంఘం(ఏపీపీహెచ్‌సీడీఏ) జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ పూర్ణచంద్రకుమార్ మాట్లాడుతూ ఆందోళనను రాష్ట్రస్థాయి నుంచి అన్ని జిల్లాలకు వికేంద్రీకరించడం ద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతామని వివరించారు. ఇందులో భాగంగా శనివారం నుంచి ప్రభుత్వానికి పంపాల్సిన అన్ని వైద్య కార్యక్రమాలు, పథకాల నివేదికలను సస్పెండ్ చేస్తామని, ఇప్పటి వరకు పీహెచ్‌సీల్లో అందించిన అత్యవసర వైద్యసేవలను సైతం నిలిపివేస్తున్నట్టు ప్రకటించారు.

పంచాయతీరాజ్ వ్యవస్థకు

పూర్వ వైభవం



- సచివాలయ సిబ్బంది సర్దుబాటు
- కార్యదర్శులకు పంచాయతీ బాధ్యతలు
- మిగిలిన సిబ్బంది మాతృశాఖకు బదిలీ
- ఇప్పటికే వలంటీర్ విధులు అప్పగింత

భీమవరం టౌన్, సెప్టెంబరు 20: గత వైసీపీ ప్రభుత్వం పంచాయతీలకు సమాంతరంగా సచివాలయాలను ఏర్పాటు చేసి వాటిని నిర్వీర్యం చేసింది. సచివాలయాలే పౌర సేవలకు ఏకైక మార్గం అంటూ ప్రకటనలు చేస్తూ వచ్చింది. కానీ సచివాలయాలల్లో ఉన్న పది మంది సిబ్బందికి సరైన విధులు లేవు. వెల్ఫేర్ అసిస్టెంట్‌లు, డిజిటల్ అసిస్టెంట్లు వంటి కొందరికి మాత్రమే పూర్తిస్థాయిలో పని ఉండేది. వీరు జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, నకళ్లు, ఇతర పౌరసేవలు నిర్వహించేవారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సచివాలయాల్లో పని చేస్తున్న అసిస్టెంట్‌లకు పూర్తిస్థాయి పనులను కల్పించే పనిలో నిమగ్నమైంది. ఇప్పటికే ఆ దిశగా సంకేతాలు పంపించింది. ఒక్క మహిళా పోలీస్ అసిస్టెంట్‌లను ఏం చేస్తారనే దానిపై స్పష్టత లేదు. మిగిలిన వారిపై స్పష్టత ఉంది. ఎవరికి ఏ బాధ్యతలు అప్పగించాలో ప్రణాళిక సిద్ధం చేశారు.

> గాడి తప్పిన పంచాయతీరాజ్ వ్యవస్థకు చికిత్స మొదలైంది. పూర్వ వైభవం సంతరించేలా కూటమి ప్రభుత్వం వడివడిగా నిర్ణయాలు తీసుకుంటున్నది. ఇప్పటికే గ్రామ, వార్డు సచివాలయ కార్యదర్శులను సర్దుబాటు చేసే ప్రయత్నాలు మొదలు పెట్టింది. ఇప్పటికే సచివాలయ కార్యదర్శులను పంచాయతీ కార్యదర్శులుగా బదిలీ చేసి, డీడీవోలుగా గుర్తింపునిచ్చింది. వారికి చెక్ పవర్ బాధ్యతలను అప్పగించి, సిబ్బంది వేతనాలను డ్రా చేసే అధికారాలను కల్పించింది.

మాతృశాఖలకు బదిలీ

పశ్చిమ గోదావరిలో 530 గ్రామ, వార్డు సచివాలయాల్లో నాలుగు వేల 200 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. ప్రతీ నెల ఇంటింటికి పెన్షన్ పంపిణీలో సచివాలయ సిబ్బంది సేవలను వినియోగిస్తున్నారు. వలంటీర్ల వ్యవస్థపై స్పష్టత రావాల్సి వుంది. ప్రభుత్వం వలంటీర్ల విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. సచివాలయ సిబ్బందికి తమ మాతృశాఖలకు అప్పగించేలా చర్యలు తీసుకుంటున్నారు. దీనివల్ల అక్కడ సిబ్బంది కొరత తీరుతుంది. నాణ్యమైన సేవలందే అవకాశం ఉంటుంది. ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లను పంచాయతీరాజ్, హౌసింగ్, ఆర్‌అండ్‌బీ శాఖలకు అగ్రికల్చర్ సిబ్బందిని వ్యవసాయ శాఖకు, వీఆర్వోలను రెవెన్యూ శాఖకు, ఫిషరీస్ అసిస్టెంట్లను మత్స్య శాఖకు, సర్వే అసిస్టెంట్లను సర్వే శాఖకు, ఏఎన్ఎంలను వైద్య శాఖకు, వెటర్నటీ అసిస్టెంట్లను పశు సంవర్థక శాఖకు హార్టికల్చర్ అసిస్టెంట్‌లను ఉద్యానవన శాఖలకు పంపే ఆలోచనలో ఉన్నారు.

వలంటీర్లపై స్పష్టత కరువు

వలంటీర్లతోనే పాలన అంటూ కొత్త వరవడి సృష్టించిన వైసీపీ.. ఎన్నికల్లో బోల్తా పడింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ వ్యవస్థను సంస్కరించే దిశగా అడుగులు వేస్తోంది. జిల్లాలో తొమ్మిది వేల 200 మంది వలంటీర్లు విధులు నిర్వహించే వారు. సార్వత్రిక ఎన్నికల ముందు వైసీపీ నాయకుల ఆదేశాలతో ఐదు వేల 200 మంది రాజీనామా చేశారు. మిగిలిన నాలుగు వేల మంది విషయంపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే వలంటీర్లు చేపట్టే పెన్షన్ పంపిణీ, ఇతర సంక్షేమ కార్యక్రమాలను సచివాలయ సిబ్బంది నిర్వహిస్తున్నారు. వలంటీర్ల లాగిన్‌లోని నివాసితుల వివరాలు, ఆవాస వివరాలను సచివాలయ సిబ్బంది లాగిన్‌లోకి మార్చేశారు. దీంతో ఇప్పుడు వలంటీర్లకు ఏ విధమైన పనులు అప్పగిస్తారనే దానిపై చర్చ నడుస్తోంది.

దొంగలొచ్చారు జాగ్రత్త !

నరసాపురం, సెప్టెంబరు 20 : నరసాపురం నియోజకవర్గంలో దొంగల భయం పట్టుకుంది. ఇంటికి తాళం వేయాలంటే ప్రజలు హడలెత్తిపోతున్నారు. వరుస చోరీలతో పోలీసులు అప్రమత్త మయ్యారు. జరిగిన దొంగతనాల తీరును బట్టి స్టూవర్టుపురం గ్యాంగ్‌గా అనుమానిస్తున్నారు. ఇప్పటికే తూర్పుతాళ్లలో బంగారు షాపు చోరీకి సంబంధించి కొన్ని ఆధారాలు చిక్కాయి. దొంగ సీసీ కెమెరాలకు సంబంధించి హార్డ్ డిస్క్‌ను తొలగించాడే తప్ప తీసుకెళ్లడం మరిచాడు. దీని ఆధారంగా పోలీసులు దొంగల గుట్టు విప్పుతున్నారు. ఈ ముఠానే రామన్నపాలెంతోపాటు పట్టణంలో పలుచోట్ల దొంగతనాలకు పాల్పడి ఉండవచ్చునన్న అనుమానాలను వ్యక్తం చేస్తు న్నారు. ఆ కోణంలో కేసు దర్యాప్తును వేగవంతం చేశారు. డీఎస్పీ మురళీకృష్ణ పర్యవేక్షణలో బృందాలను ఏర్పాటుచేసి దొంగల కోసం గాలిస్తున్నారు. గతంలోను ఇలాంటి చోరీలు ఈ ప్రాం తంలో జరిగాయి. ఇంత వరకు వాటిలో చిక్కుముడి వీడలేదు. అప్పట్లో వైఎస్ పాలెం, సీతారాం పురం గ్రామాల్లో వరుస చోరీలు జరిగాయి. స్వర్ణాంధ్ర కాలేజీలో ప్రవేశించి కార్యదర్శి గది తాళం పగలగొట్టి టేబుల్‌లో ఉన్న నగదును ఎత్తుకెళ్లారు. వైఎస్ పాలెంలో మూడు ఇళ్లల్లో వరుస చోరీలు చేశారు. సీతారాం పురం సౌత్‌లో తాళం వేసిన ఇంట్లో చోరీ చేసి బంగారాన్ని దోచుకెళ్లారు. ఏడాదిన్నర క్రితం జరిగిన ఈ కేసులో ఎటువంటి పురోగతి లేదు.

ఉచిత ఇసుకకు ప్రత్యేక పోర్టల్

భీమవరం టౌన్, సెప్టెంబరు 20 : ప్రజలు సులభంగా ఉచిత ఇసుకను పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ఈ మేరకు విడుదల చేసిన ప్రకటనలో.. 'ఇసుకకు రవాణా, నిర్వహణ చార్జీలు చెల్లిస్తే రాష్ట్ర ప్రభుత్వం ఇంటి వద్దకే దిగుమతి చేసే సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చింది. వినియోగదారుడు నిర్మాణ అనుమతులు, ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్ ద్వారా ఇసుక లభ్యతను బట్టి 24 గంటలు బుకింగ్ చేసుకునే సదుపాయం ఉంది. ఇసుకను ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్న అనంతరం గనులు, భూగర్భ శాఖ వద్ద నమోదైన వాహనంలో మాత్రమే ఉచిత ఇసుక రవాణాకు అనుమతిస్తాం' అని కలెక్టర్ వివరించారు.



చెరకు పంటను పరిశీలిస్తున్న ఏపీ చెరకు రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మర్రాపు తదితరులు

చెరకు టన్నుకు రూ.4 వేలు మద్దతు ధర ప్రకటించాలి

ద్వారకాతిరుమల, సెప్టెంబరు 20: టన్ను చెరకుకు 9.5 రికవరీ శాతంపై రూ.4 వేలు మద్దతు ధరను ప్రకటించాలని ఏపీ చెరకు రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మర్రాపు సూర్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని తక్కెళ్లపాడు, గుణ్ణంపల్లి గ్రామాల్లో చెరకు పంటను పరిశీలించారు. తక్కెళ్లపాడులో చెరకు రైతు ఈశ్వరరెడ్డి 2468 రకం సాగు చేయగా దిగుబడి ఎకరాకు 70 టన్నులు రావడంతో రైతు నుంచి వివరాలు తెలుసుకున్నారు. రాష్ట్రంలో చెరకు విస్తీర్ణం 5 లక్షల ఎకరాల నుంచి 5 వేల ఎకరాలకు పడిపోయిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల వల్ల చెరకు రైతుల సంక్షోభంలో కూరుకుపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. చెరకు ఫ్యాక్టరీలన్నీ మూతపడ్డాయని రైతులు, కూలీలు, కార్మికులు ఉపాధి కోల్పోయారన్నారు. ఆంధ్రాసుగర్స్ పరిశోధన కేంద్రం అభివృద్ధి చేసిన చెరకు విత్తనాన్ని రైతు ఈశ్వరరెడ్డి సాగుచేసి సత్ఫలితాలు సాధించారన్నారు. సంఘనేతలు కె.భాస్కరరావు, కె.శ్రీనివాస్, జివి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

24న ఉమ్మడి జిల్లా ఎస్జీఎఫ్ ఎంపికలు ఇలా

ఏలూరు అర్బన్, సెప్టెంబరు 20 : ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్, జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో అండర్-14, 17 విభాగాల్లో బాలబాలికల బాస్కెట్‌బాల్, రెజ్లింగ్, వెయిట్ లిఫ్టింగ్, స్కేటింగ్, కరాటే, స్విమ్మింగ్ జట్ల ఎంపికలు ఈనెల 24న నిర్వహించనున్నట్టు ఎస్జీఎఫ్ కార్యదర్శి కె.అలివేలు మంగ ఓ ప్రకటనలో తెలిపారు. ఎంపికలకు హాజరయ్యే విద్యార్థులు ఎంట్రీఫారంలను తప్పనిసరిగా తెచ్చుకోవాలని సూచించారు. బాలికలకు బాస్కెట్‌బాల్ ఎంపికలు ఏలూరు కస్తూరిబా మున్సిపల్ బాలికోన్నత పాఠశాల, బాలబాలికలకు స్విమ్మింగ్ ఎంపికలు ఏలూరు ఏ.ఎస్.ఆర్ స్టేడియం, బాలబాలికలకు రెజ్లింగ్, వెయిట్ లిఫ్టింగ్, స్కేటింగ్, కరాటే ఎంపికలు ఏలూరు ఇండోర్ స్టేడియంలో జరుగుతాయన్నారు. వివరాలకు 90308 94311 నంబరులో సంప్రదించాలని కోరారు.

సౌత్ సెంట్రల్ పరిధిలో పలు రైళ్లు రద్దు

ఏలూరు క్రైం, సెప్టెంబరు 20 : సౌత్ సెంట్రల్ రైల్వే విజయవాడ డివిజన్ పరిధిలోని సిగ్నల్ వ్యవస్థ ఆధునీకరణ, నాన్ ఇంటర్ లాకింగ్ పనులు చేపడుతున్న నేపథ్యంలో 11 రైళ్లను రద్దు చేస్తున్నట్లు విజయవాడ సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. కొవ్వూరు- గోదావరి-రాజమండ్రి - కడియం సెక్షన్లలో ఈ పనులు నిర్వహిస్తున్న దృష్ట్యా రైళ్ళు రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు.

రద్దయిన రైళ్ళు : 29వ తేదీన తిరుపతి - విశాఖపట్టణం (22708), 30వ తేదీన విశాఖపట్టణం - తిరుపతి (22707), విజయవాడ - విశాఖపట్టణం (12718) విశాఖపట్టణం-విజయవాడ (12717),విశాఖపట్టణం-గుంటూరు(22701), గుంటూరు-విశాఖ పట్టణం (22702), విజయవాడ - రాజమండ్రి (07768), రాజమండ్రి - విశాఖపట్టణం (07465), విశాఖపట్టణం - రాజమండ్రి (07467) 29, 30వ తేదీల్లో గుంటూరు -విశాఖపట్టణం (17239) ఈనెల 30, అక్టోబరు 1వ తేదీన విశాఖపట్టణం -గుంటూరు (17240) వెళ్లాల్సిన రైళ్లను రద్దు చేశారు.



భీమవరం టౌన్ రైల్వేస్టేషన్‌లో భద్రతా సిబ్బందిని సత్కరిస్తున్న దృశ్యం

13 మంది ఆర్‌పీఎఫ్ సిబ్బందికి సత్కారం

భీమవరం క్రైం, సెప్టెంబరు 20 : ప్రయాణికుల రక్షణలో భద్రతలో రైల్వే భద్రతా దళాలు చిత్తశుద్ధితో పనిచేస్తాయని భీమవరం టౌన్ రైల్వేస్టేషన్ సీఐ షేక్ దస్తగిరి అన్నారు. రైల్వే భద్రతా దళ వ్యవస్థాపక దినోత్సవం శ్రీవిజ్ఞానవేదిక, టౌన్ ఆర్‌పీఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ ప్రయాణికుల విలువైన వస్తువులను దొంగల బారి నుంచి రక్షణ కల్పించడంతో పాటు రైలు ఎక్కే సమయంలో ప్రమాదాలకు గురయ్యే ప్రయాణికుల ప్రాణాలను కాపాడిన ఘటనలు అనేకం ఉన్నాయన్నారు. చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ 13 మంది డివిజన్‌లోని ఆర్‌పిఎఫ్ సిబితో పాటు సిబ్బందిలను సత్కరించామన్నారు.ఆర్‌పీఎఫ్ ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, కె.రఘురామయ్య , బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏలేటి న్యూటన్, డీఎన్నార్ కళాశాల మేనేజర్ వీరయ్య, కెప్టెన్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

మావుళ్ళమ్మ ఆలయంలో అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు

భీమవరం టౌన్, సెప్టెంబరు 20 : మావుళ్ళమ్మ ఆలయంలో ప్రతిపాదించిన అభివృద్ధి పనులకు సంబంధించి అంచనాలు రూపొందించేందుకు దేవదాయ ధర్మదాయ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ దుర్గేష్ కుమార్, డిప్యూటీ స్థపతి శ్రీనివాసాచారి పరిశీలించారు. పార్కింగ్ స్థలం, ప్రసాదాల తయారీ కోసం భవనం, పెయింటింగ్ తదితర పనులు కోసం భీమవరం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సైదా, భీమవరం అసిస్టెంట్ ఇంజినీర్ రాజ్ కుమార్, సైట్ ఇంజనీర్ హేమంత్ పరిశీలించారు. ఆలయ సహాయ కమిషనర్ బుద్ధ మహాలక్ష్మి నగేష్ సుబ్బారాయుడు ,ఈవో కృష్ణంరాజు , అర్చకుడు మద్దిరాల మల్లిఖార్జున శర్మ పాల్గొన్నారు.



అమ్మపాలెం వరిపొలంలో పర్యటించిన మెక్సికో బృందం

రైతు శాస్త్రవేత్తల పనితీరు అద్భుతం

పెదవేగి సెప్టెంబరు 20 : రైతు సాధికార సంస్థ రూపొందించిన రైతు శాస్త్రవేత్తల కోర్సు, శాస్త్రవేత్త పనితీరు అద్భుతంగా ఉందని మెక్సికో దేశ ప్రభుత్వ ఏరియా డైరెక్టర్ డియాజ్ మరియా కితాబునిచ్చారు. మెక్సికన్ బృందం మూడురోజుల పర్యటనలో భాగంగా పెదవేగి మండలం అమ్మపాలెంలో శుక్రవారం పర్యటించింది. గ్రామంలో సాగవుతున్న ప్రకృతి సాగు విధానాలు, రైతులు అవలంభిస్తున్న పద్ధతులను బృందం పరిశీలించింది. ఏలూరు మండలం వెంకటాపురంలో పర్యటించిన బృందం అక్కడ రైతు సాధికార సంస్థ సూచనల ప్రకారం వరిపొలంలో గట్లను వెడల్పుచేసి, గట్లపై కూరగాయలు పండిస్తూ అదనపు ఆదాయాన్ని అందుకుంటున్న విధానాన్ని అక్కడి రైతులు, మెక్సికో బృందానికి వివరించారు. ఈ విధానంలో ఎకరానికి రూ.30వేలు అదనపు ఆదాయాన్ని పొందుతున్నామని రైతులు తెలిపారు. రసాయన రహిత విధానంలో పండిస్తున్న కూరగాయలను కలెక్టర్ కార్యాలయ సముదాయంలో విక్రయిస్తున్నామని, వరిపంట ఉత్పత్తులను శ్రీవారి నైవేద్యం, నిత్యాన్నదానం కోసం తిరుమల తిరుపతి దేవస్థానానికి సరఫరా చేస్తున్నామని చెప్పారు.

కొబ్బరి అధరహో!



- ఆల్‌టైం రికార్డు ధర
- 1000 కాయలు రూ.13 వేలు
- దిగుబడి తగ్గింది.. ధర పెరిగింది
- ఊపందుకున్న ఎగుమతులు..
- ఉత్తరాధి రాష్ట్రాలకు కురిడీ ఎగుమతి
- ఢిల్లీ క్వాలిటీ కాయలు రూ. 15 వేలు

పాలకొల్లు, సెప్టెంబరు 20: ఉభయ గోదావరి జిల్లాల్లో కొబ్బరి రైతులు సంతోషంలో ఉన్నారు. దశాబ్ద కాలానికి ముందు కొబ్బరి ధర గరిష్ఠంగా రూ.12 వేలు పలికింది. ఇపుడు రైతు వారి కొనుగోల్లు తూర్పుగోదావరి జిల్లాల్లో వెయ్యి కాయలు ధర రూ.13 వేలు పలుకుతుండగా ఉమ్మడి పశ్చిమలో ఆయా ప్రాంతాలను బట్టి రూ.12 వేల నుంచి 13 వేలు ఉంది. పండగల సీజన్ మొదలు కావడం, సమీపం రోజుల్లో దశమి, దీపావళి పండుగలు ఉండటంతో ఎగుమతులు ఊపందుకున్నాయి. కాగా కొబ్బరి దిగుబడి మూడింట రెండొంతులకు పడిపోయింది. ఎకరానికి 2 వేల కాయలు దిగుమతి వచ్చే పరిస్థితులు గతంలో ఉండగా ఇపుడు 1000, 1500 మధ్యలో దిగుబడి వస్తున్నది. దీనికి తోడు సమీప రాష్ట్రాలైన కేరళ, తమిళనాడు, కర్ణాటకలో కొబ్బరి దిగుబడి తగ్గుముఖం పట్టింది. దీంతో ధరలు పెరిగాయి. పాలకొల్లు, తణుకు, ఏలూరు, భీమవరం వంటి పట్టణ ప్రాంతాల్లో పెద్ద సైజు కొబ్బరి కాయ రూ.25 అమ్ముతున్నారు. కొబ్బరి బొండం ధర రూ.15 నుంచి రూ.25 వరకు ఉన్నది.

ఉత్తరాధి రాష్ట్రాలకు ఎగుమతులు

ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోనూ, తూర్పుగోదావరి జిల్లాల్లోనూ కోనసీమ ప్రాంతాల్లో నాణ్యత గల కొబ్బరి కాయలను అటకకు వేస్తారు. ఇవి కురిడీగా మారిన తరువాత దిగుమతి చేస్తారు. కురిడీలో పెద్ద సైజు ఎగుమతి ధరలు వెయ్యి కాయలు రూ.14 వేలు ఉండగా చిన్న సైజు కాయలు రూ.11 వేలు ఉంది. ఢిల్లీ క్వాలిటీ కాయ ధర సైతం రూ.14 వేలు పలుకుతుంది.

వ్యాపారుల్లో జోష్

ధరలు మెరుగ్గా ఉండటంతో కొబ్బరి వర్తకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత ఐదారేళ్ళుగా కొబ్బరి మార్కెట్ ధరల్లో నిలకడ లేకపోవడం, 2018, 19 ప్రాంతాల్లో కాయ ధర కనిష్ఠంగా రూ.5 రూపాయలు పడిపోవడంతో వ్యాపారులు నష్టాలు చవి చూశారు. గత ఏడాది కాలంగా కొబ్బరి ధరలు పెరుగుతూ వస్తున్నాయి. దీంతో కొబ్బరి నిల్వ చేసిన వర్తకుల పంట పండింది. ధరలు ఆశాజనకంగా ఉండటంతో రైతులు వారి కొబ్బరి కొనుగోళ్ళను వర్తకులు ముమ్మరం చేశారు. రైతుల వద్ద కొబ్బరికాయలను కొబ్బరి వర్తకులు పోటీ పడి కొనుగోలు చేస్తున్నారు. గడిచిన వేసవిలో కొబ్బరి దిగుబడి గణనీయంగా పడిపోయింది. కొంత మంది రైతులు ఐదారు నెలలు పాటు కొబ్బరి దింపు తీయలేదు. ఇపుడు గతం కంటే దిగుబడి కొంత మేర పెరగడం, ధరలు ఆశాజనకంగా ఉండటంతో కొబ్బరి రైతులు ఊపిరి పీల్చుకుంటున్నారు. మరోవైపు ఉద్యాన శాఖ నుంచి కొబ్బరి రైతులకు ఏ విధమైన సహాయం అందడం లేదు. క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించడం లేదు. రైతులకు సూచనలు ఇవ్వడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేరళ తరహాలో సబ్సిడీపై ఎరువుల అందించాలని రైతులు కోరుతున్నారు.

నరసాపురం-మచిలీపట్నం రైల్వే లైన్‌కు సానుకూలం

కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాసవర్మ



విలేకర్లతో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ

నరసాపురం, సెప్టెంబరు 20: నరసాపురం మచిలీపట్నం మధ్య ఇటీవల బడ్జెట్‌లో ప్రతిపాదించిన కొత్త రైల్వేలైన్ నిర్మాణంపై రైల్వే చేపట్టిన సర్వే అనుకులంగా ఉన్నట్లు కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాసవర్మ చెప్పారు. నరసాపురంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మొగల్తూరు- బంటుమిల్లి మీదుగా మచిలీపట్నం వరకు చేపట్టే కొత్త రైల్వేలైన్‌కు అయ్యే ఖర్చు, భూసేకరణ, ప్రయాణికుల రద్దీ, ఇతర రూట్లలోని మార్గాలతో అనుసంధానం తదితర అంశాలపై రైల్వే ప్రాథమిక సర్వే చేసిందన్నారు. మరో 15 రోజుల్లో ఈ నివేదిక ఢిల్లీలోని రైల్వే బోర్డుకు వెళ్లతుందన్నారు.తరువాత ఈ ప్రాజెక్టుకు క్లియరెన్స్ వస్తుందని మంత్రి చెప్పారు.రాష్ట్ర విభజన తరువాత ఏపీ నుంచి వారాణసీ వెళ్లేందుకు ప్రత్యేక రైలు లేదు, ప్రస్తుతం విశాఖ నుంచి ఒక రైలు నడుస్తున్నా అది విజయనగరం జిల్లా వాసులకే తప్ప మిగిలిన జిల్లా వాసులకు పెద్దగా ఉపయోగం ఉండటం లేదు. దీన్ని పరిగణలోకి తీసుకుని నరసాపురం నుంచి నడపాలని రైల్వే మంత్రిని కోరినట్లు శ్రీనివాసవర్మ చెప్పారు. లేదా నరసాపురం నుంచి మరో రైలును నడిపితే ఉభయగోదావరి జిల్లా వాసులతో పాటు కృష్ణా, గుంటూరు ఇతర జిల్లా వాసులకు ఎంతగానో ఉపయోగపడుతుందని రైల్వే మంత్రి దృష్టికి తీసుకెళ్లామన్నారు. వీటితో పాటు నరసాపురం నుంచి వందే భారత్ నడపాలని కోరామన్నారు. ఇది కాకుండా చెన్నై విజయవాడల మధ్య నడుస్తున్న వందే భారత్ నరసాపురం లేదా భీమవరం వరకు పొడిగించాలని విన్నవించామన్నారు. మరో మూడు నెలల్లో వీటిపై క్లారిటీ వస్తుందని చెప్పారు. ఇవికాకుండా నరసాపురం నుంచి ప్రతి ఆదివారం హైద్రాబాద్‌కు నడుస్తున్న స్పెషల్, వీక్లి బెంగుళూరు స్పెషల్‌ను కూడా రెగ్యూలర్ చేయాలని మంత్రిని కోరామన్నారు. కోటిపల్లి రైల్వేలైన్ పనులు గత ప్రభుత్వ హయంలో నిర్లక్ష్యానికి గురయ్యాయన్నారు. రాష్ట్రవాటాగా ఒక్క రూపాయి కూడా వైసీపీ చెల్లించలేదన్నారు. ఇప్పటి వరకు రైల్వే ఈ ప్రాజెక్టుకు రూ.1200 కోట్లు ఖర్చు చేసిందన్నారు. కోనసీమ జిల్లాలో భూసేకరణ పెండింగ్ పడిందన్నారు. దిగమర్రు నుంచి పామర్రు వరకు చేపట్టే 165 జాతీయ రహదారి పనుల్ని వేగవంతం చేస్తామన్నారు. భీమ వరం, ఉండి రహదారిలో పెండింగ్ పడిన వంతెన పనుల్ని వచ్చే నెలలో మొదలు పెడతామని మంత్రి చెప్పారు. ఎమ్మెల్యే నాయకర్, ఆర్డీవో అంబ రీస్, శాసన మండలి మాజీ చైర్మన్ షరీఫ్, పొత్తూరి రామరాజు, కొవ్వలి నాయుడు, వీవీఆర్‌లు పాల్గొన్నారు.

గంజాయి నియంత్రణకు కృషి : ఐజీ అశోక్‌కుమార్



తాడేపల్లిగూడెం రూరల్, సెప్టెం బరు 20: రాష్ట్రంలో గంజాయి నియం త్రణపై ప్రత్యేక దృష్టి సారిం చామని ఏలూరు రేంజి ఐజీ అశోక్ కుమార్ పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం రూరల్ సర్కిల్ పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీల్లో భాగంగా శుక్రవారం పరిశీలించారు. ఏలూరు రేంజ్ పరిధిలో అసంపూర్తిగా ఉన్న పోలీస్‌స్టేషన్ భవణాల ఏర్పాటుపై దృష్టి సారించామన్నారు. జిల్లాకు సైబర్ క్రైం స్టేషన్ ఏర్పాటు చేస్తామన్నారు. సోషల్ మీడియా మోసాల బాధితులకు అండగా ఉండేందుకు, బాధితులకు అవగాహన కల్పించేందుకు స్పెషల్ సెల్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎస్పీ నయీం అస్మి, డీఎస్పీ మూర్తి, సీఐలు రమేష్, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.



చందు కుటుంబీకులకు సాయం అందిస్తున్న చంద్రబాబు

కార్యకర్త కుటుంబానికి బొలిశెట్టి, చంద్రబాబు చేయూత

తాడేపల్లిగూడెం రూరల్, సెప్టెంబరు 20: తాడేపల్లిగూడెం మండలం పెదతాడేపల్లి మాజీ ఎంపీటీసీ పసుమర్తి చందు ఇటీవల ఆకస్మికంగా మృతి చెందగా ఆయన కుటుంబానికి ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ రూ.5 లక్షలు నగదును శుక్రవారం సీఎం చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా అందించారు. చందు కుటుంబ పరిస్థితి తెలిసిన చంద్రబాబు నాయుడు తన తరపున రూ.3 లక్షలతో పాటు ఆయన పిల్లల చదువుకు అవసరమైన సొమ్ము అందించారు. మంత్రి నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ, పెదతాడేపల్లి సర్పంచ్ పోతుల అన్నవరం పాల్గొన్నారు.



నూతన సభ్యులను ఆహ్వానిస్తూ కండువా కప్పుతున్న నాయకురాలు

అంగన్‌వాడీ కార్యకలాపాలు ఒకే యాప్‌లో ఉండాలి

చింతలపూడి, సెప్టెంబరు 20 : అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ కు సంబంధించిన యాప్‌లన్నీ ఒకే యాప్ లోనికి తీసుకురావాలని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ (ఏఐటీయుసీ)జిల్లా అధ్యక్షురాలు గంధం అంజమ్మ విజ్ఞప్తి చేశారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో యూనియన్‌లోకి నూతన సభ్యులను ఆహ్వానిస్తూ జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. ప్రభుత్వం ఇచ్చే రకరకాల యాప్‌లు వారిచ్చిన ఫోన్లలో పనిచేయడం లేదని యాప్‌లన్నీ ఒకే యాప్‌లోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.

ట్రిపుల్ ఐటీలో పూర్తిస్థాయి ప్రక్షాళనకు చర్యలు

రాష్ట్ర కళాశాల విద్యాశాఖ కమిషనర్ డాక్టర్ పోలా భాస్కర్



మెస్‌లో భోజన సదుపాయాలపై విద్యార్థులను అడిగి తెలుసుకుంటున్న కమిషనర్

నూజివీడు/నూజివీడు టౌన్,సెప్టెంబరు 20 : నూజివీడు ట్రిపుల్ ఐటీ లోని విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు అందించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వెనుకబడిన తరగతుల శాఖ కార్యదర్శి, రాష్ట్ర కళాశాల విద్యాశాఖ కమిషనర్ డాక్టర్ పోలా భాస్కర్ ట్రిపుల్ ఐటీ అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యత లేని ఆహారం అందిస్తున్న కారణంగా రెండు నెలలుగా వారు అనారోగ్యం బారిన పడడం, విద్యార్థుల ఫిర్యాదుపై జిల్లా అధికారులు, రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారధి ఆకస్మిక తనిఖీలు చేసి ఆహారం నాణ్యత లేదని నిర్ధారించిన విషయం విధితమే. ఉన్నతాధికారుల కమిటీ బృందం శుక్రవారం ట్రిపుల్ ఐటీని సందర్శించింది. కలెక్టర్ కె.వెట్రి సెల్వితో కలిసి భాస్కర్ ఒకటో నంబరు మెస్‌ను అక్కడ ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. భోజన పదార్థాల తయారీ,పారిశుధ్య నిర్వహణ, సరుకుల నాణ్యతను పరిశీలించారు. అనంతరం సమావేశపు హాలులో ట్రిపుల్ ఐటీ అధికారులు, కలెక్టర్‌తో సమీక్షించారు. ట్రిపుల్ ఐటీలో జరుగుతున్న పరిణామాలపై రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా ఉందన్నారు. పూర్తి స్థాయి ప్రక్షాళన చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం, మెరుగైన సౌకర్యాలు అందించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలి. మెస్ కాంట్రాక్టర్‌ను మార్చి కొత్త టెండర్లు పిలవాలి.ఆహార నాణ్యతను, పారిశుధ్యాన్ని పర్యవేక్షించటానికి కమిటీలు ఏర్పాటు చేయాలి. కమిటీలో పౌష్టికాహార నిపుణులు, ట్రిపుల్ ఐటీ అధికారులు, విద్యార్థి ప్రతినిధులు సభ్యులుగా ఉండాలి. కమిటీ ప్రతివారం సమీక్షించుకుని ఆహార పదార్థాల తయారీ, సరుకుల నాణ్యతను యాప్‌లో నమోదు చేయాలి. నాణ్యతలో ఏమైనా లోపాలు ఉంటే వెంటనే కాలేజీ మేనేజ్‌మెంట్ దృష్టికి తీసుకురావాలి. ప్రాంగణంలో సీసీ కెమేరాల పర్యవేక్షణ ఉండాలని సూచిం చారు. కలెక్టర్ కె.వెట్రిసెల్వి, రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ మండలి చైర్మెన్ రామ్మోనరావు, ఆర్డీవో భవానిశంకరి, వైస్ ఛాన్సలర్ ఎం.విజయ్‌కుమార్, రిజిస్ట్రార్, ఇన్‌చార్జి డైరెక్టర్ అమరేంద్రకుమార్, బండి ప్రసాద్ పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్లకు రీసర్వే చిక్కులు

ఎల్‌పీ నెంబరు వచ్చినా రిజిస్ట్రేషన్లు అవక రైతుల ఇబ్బందులు



ఆచంట, సెప్టెంబరు 20: రిజిస్ట్రేషన్ శాఖలో నిబంధనల వల్ల భూములు, స్థలాలు అమ్మకాలు, కొనుగోలు విషయంలో కక్షిదారులు తరచూ అనేక ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. ఇటీవల లావాదేవీలు తగ్గిపోయాయి. ప్రభుత్వం సుమారు సంవత్సరం క్రితం వ్యవసాయ భూములకు సంబంధించి భూముల రీసర్వే విధానాన్ని పెట్టింది. అయితే సర్వే చేసిన అనంతరం అధికారులు ఆయా సర్వే నంబర్లకు సంబంధించి ఎల్‌పీ నెంబర్లు కేటాయించారు. ఎల్‌పీ నెంబరు కేటాయించిన భూముల సర్వేకు సంబంధించి కొన్ని నెలల పాటు రిజిస్ట్రేషన్‌లు నిలిచిపోయాయి. ఆచంట సబ్ రిజిస్ట్రార్ పరిధిలో ఆచంట, పెనుగొండ, పోడూరు మూడు మండలాలకు సంబంధించి 20 గ్రామాలు ఆచంట సబ్ రిజిస్ట్రార్ పరిధిలో ఉన్నాయి. అయితే ఆచంట మండలంలోని కొడమంచిలి, కరుగోరుమిల్లి, పెనుమంచిలి, గ్రామాలు పోడూరు మండలంలో రావిపాడు, మినిమించిలిపాడు గ్రామాలు, పెనుగొండ మండలంలో ములపర్రు గ్రామాలకు సంబంధించి రీ సర్వే నెంబర్లకు సంబంధించి ఎల్‌పీ నంబర్లు కేటాయించారు. ఈ గ్రామాలకు సంబంధించి ఏడు నెలలుగా రిజిస్ట్రేషన్‌లు నిలిచిపోయాయి. భూములు అమ్మాలన్నా, ఇంటిలో వారికి సెటిల్‌మెంటు దస్తావేజు రాయాలన్నా, పెళ్ళి దస్తావేజులు రాయాలన్నా రిజిస్ట్రేషన్‌లు జరగలేదు. ఇటీవలే ఎల్‌పీ నెమ్మదిగా రిజిస్ట్రేషన్‌లు జరుగుతున్నాయి. అయితే శుక్రవారం రిజిస్ట్రేషన్ ఆగిపోయాయి.ప్రభుత్వం ఎల్‌పీ నెంబర్లు తొలగిస్తారనే ప్రచారం ఉండటంతో దానికనుగుణంగానే డేటా అవడం లేదని సమాచారం.

నెల రోజులుగా రిజిస్ట్రేషన్లు లేవు

ఆచంట మండలం పెదమల్లం గ్రామానికి సంబంధించి భూములు రీ సర్వే చేయలేదు. అయినప్పటికి నెల రోజులుగా ఈ గ్రామానికి సంబంధించి రిజిస్ట్రేషన్‌లు నిలిచిపోయాయి. సర్వే నెంబరుకు సంబంధించి డేటా వివరాలు అందుబాటులో లేకపోవడంతో రిజిస్ట్రేషన్‌లు నిలిచిపోయాయి. సంబంధిత అధికారులను అడిగినప్పటికి సాంకేతిక సమస్య అని ఒకరు, మా పరిధిలో ఎటువంటి ఇబ్బంది లేదని మరొకరు చెపుతూ వస్తున్నారు. సంబంధిత అధికారులు తక్షణం చర్యలు తీసుకుని కక్షిదారులకు ఇబ్బందులు లేకుండా సజావుగా రిజిస్ట్రేషన్ జరిగేలా చూడాలని రైతులు కోరుతున్నారు.



వివరాలు తెలుపుతున్న ఏలూరు జిల్లా ఎస్పీ కిషోర్

బాలిక అత్యాచారం కేసులో వార్డెన్, అతని భార్య, మేనకోడలు అరెస్టు

ఏలూరు క్రైం, సెప్టెంబరు 20 : బాలికపై అత్యాచారానికి పాల్పడిన వార్డెన్‌తో పాటు అతనికి సహకరించిన అతని భార్య, మరో యువతిని అరెస్టు చేసినట్టు ఏలూరు జిల్లా ఎస్పీ కిషోర్ చెప్పారు.శుక్రవారం విలేకరుల సమావేశంలో కేసు వివరాలను వెల్లడించారు. ఏలూరులో ఉన్న సేవాశ్రమం బాలికల వసతి గృహాన్ని గతంలో శ్రీస్వామి దయానంద సరస్వతికి సం బంధించిన ఎయిమ్ ఫర్ సేవా ఆలిండియా మూమెంట్ ఫర్ సేవా అనే ట్రస్టును నిర్వహిస్తున్నది. అమెరికాకు చెందిన గురుకృత అనే సంస్థ భవన నిర్మాణానికి నిధులను సమకూర్చింది. 2018లో ఈ ట్రస్టు రిజిస్ట్రేషన్ చేయిం చుకున్నారు. అయితే బాలికల వసతి గృహం నిర్వహించడానికి ఎలాంటి అనుమతులు పొందలేదన్నారు. తొలుత శేషం రాజు అనే వృద్ధుడు మేనేజర్‌గా వ్యవహరించేవాడు. అతని వద్దకు ఏలూరు గ్రీన్ సిటీలో నివాసం ఉంటున్న బొమ్మిరెడ్డిపల్లి శశికుమార్ (56) తరచుగా వెళ్ళేవారు. తాను చింతలపూడి మండలంలోని వసతి గృహంలో వార్డెన్‌గా పనిచేస్తున్నానని తనకు ఎంతో అనుభవం ఉందని పార్టు టైమ్‌గా అక్కడ ఉద్యోగం చేస్తానని చెప్పుకొచ్చాడు. పురుషులకు అవకాశం లేదని చెప్పడంతో అతని భార్యకు అవకాశం ఇవ్వమని కోరడంతో అతని భార్య ఫణిశ్రీకి(52) వార్డెన్‌గా అవకాశం కల్పించారు. తన మేనకోడలు బయ్యారపు లావణ్య (20)ను పరిచయం చేసి కేర్ టేకర్‌గా ఉద్యోగం ఇప్పించారు.యాజమాన్యానికి శేషంరాజుపై చెడుగా చెప్పి అతనిని అక్కడ నుంచి తొలగించారు. అక్కడ పరిస్థితి అంతా తన చేతిలోకి వచ్చేలా చూసుకున్నారు. శశికుమార్‌కు ఏలూరులో మణి డిజిటల్స్ అనే ఫోటో స్టూడియో కూడా ఉంది. ఆ వసతి గృహంలో చదివే విద్యార్థినులకు ఫోటో గ్రఫీపై మక్కువ కల్పించి వారికి నేర్పిస్తానని నమ్మబలికి వేరే ప్రాంతా లకు తీసుకువెళ్తా ఉండేవాడు. అదే క్రమంలో ఈనెల 15న ఆ వసతి గృహంలో చదువుతున్న 8వ తరగతి విద్యార్థినిని లావణ్య, ఫణిశ్రీలు బలవంతంగా తీసుకువెళ్ళి శశికుమార్ కారులో ఎక్కించారు. అతను కారులో బాపట్ల తీసుకువెళ్ళి అక్కడ అత్యాచారానికి పాల్పడ్డాడు. బాలిక జరిగిన సంఘటనను తల్లి దండ్రులకు, తోటి విద్యార్థులకు చెప్పడంతో ఏలూరు టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు అందింది. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. ఈ కేసులో ప్రధాన నిందితుడైన శశికుమార్, అతని భార్య ఫణిశ్రీ, కేర్ టేకర్ లావణ్యలను శుక్రవారం శుక్రవారం మధ్యాహ్నం అరెస్టు చేశామని ఎస్పీ చెప్పారు. ఏలూరు డీఎస్పీ శ్రావణ్ కుమార్, టూటౌన్ సీఐ రమణ, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ ఆది ప్రసాద్, నిడమర్రు ఇన్‌స్పెక్టర్ సుభాష్, మహిళా ఎస్ఐ నాగ కల్యాణిలను ఎస్పీ అభినందించారు.

క్రైమ్ కార్నర్

అనారోగ్యం భరించలేక వృద్ధుడి ఆత్మహత్య

ఏలూరు క్రైం, సెప్టెంబరు 20 : ఆనారోగ్యంతో బాధపడుతున్న వృద్ధుడు జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఏలూరు రూరల్ పరిధిలోని బీడీ కాలనీలో ఉన్న ద్వారకానగర్‌కు చెందిన తమ్మా కోటి నాగేశ్వరరావు (68) భార్య నాలుగు సంవత్సరాల క్రితం మరణించింది. అతనికి ఒక కుమారుడు ఉన్నాడు. కుమారుడు మద్యానికి బానిస కావడంతో కోడలు పుట్టింటికి వెళ్ళిపోయింది.అనారోగ్యంతో బాధపడుతున్న నాగేశ్వరరావు బాధను భరించలేక శుక్రవారం ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో ఉరి వేసుకున్నాడు. అతను కనిపించడం లేదని చుట్టుపక్కల వారు చూడగా ఉరి వేసుకుని కనిపించాడు. అతని కుమారుడు నాలుగు రోజుల క్రితం రాజమహేంద్రవరం ఎలక్ట్రికల్ పనుల నిమిత్తం వెళ్ళాడు. ఏలూరు రూరల్ ఎస్ఐ సీహెచ్ దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్ళి పరిశీలించారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

మోటార్ సైకిల్ ఢీకొని బాలుడికి గాయాలు

ఉండి సెప్టెంబరు 20: మోటర్ సైకిల్ ఢీకొని ఒక బాలుడికి తీవ్ర గాయాలయ్యాయి ఉండి మండలం ఉప్పులూరు గ్రామంలో కొల్లి రక్షణబాబు (9)అనే బాలుడు కొత్త చర్చి ఎదురుగా రోడ్ మీద వుండగా వెనుకవైపు నుంచి వచ్చిన మోటర్ సైక్లిస్ట్ బలంగా ఢీకొట్టడంతో బాలుడి తలకు తీవ్ర గాయమైంది. భీమవరంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ నజీరుల్లా తెలిపారు.

చేపల లోడు లారీ బోల్తా..పలువురికి గాయాలు

ఉంగుటూరు, సెప్టెంబరు 20 : ఉంగుటూరు మండలం నారాయణపురం జాతీయ రహదారిపై శుక్రవారం ట్రక్ ఆటోను ఢీకొని చేపల లోడ్‌తో వెళుతున్న కంటెయినర్ రోడ్డుకు అడ్డంగా పడిపోయింది. ట్రక్కు ఆటో డివైడర్ మధ్యలోకి వెళ్ళి పడింది. కంటెయినర్‌లో ప్రయాణిస్తున్న చేపల పట్టుబడి కార్మికులతో పాటు డ్రైవర్, గుమస్తాలకు గాయాలయ్యాయి. వీరిని తాడేపల్లిగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు. చేబ్రోలు ఎస్ఐ సూర్య భగవాన్ కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

పిచ్చి కుక్క దాడి..ఐదుగురికి గాయాలు

రెండు కుక్క పిల్లలు మృతి





పోలవరం, సెప్టెంబరు 20 : పోలవరంలో శుక్ర వారం పిచ్చికుక్క దాడి చేసి గ్రామంలో ఐదు గురిని తీవ్రంగా గాయపరిచింది. రెండు కుక్కపిల్లల్ని చంపివేసింది. పోలవరం పంచాయతీ గణేశ్ నగర్‌కి చెందిన ఐదేళ్ళ చిన్నారి పసుపులేటి వెంకటరమణని, బీసీ కాలనీకి చెందిన గౌస్ మెహిద్దీన్‌లను పిచ్చికుక్క గాయ పరిచింది. రెండు చిన్న కుక్కపిల్లల్ని కరవడంతో చనిపోయాయి. ప్రగడపల్లి గ్రామానికి చెందిన విజయకుమార్, పైడిపాక చంద్రన్న కాలనీకి చెందిన తిరు మలశెట్టి శ్రీరమణి , ఎన్టీఆర్ కాలనీకి చెందిన అప్పలాచారిలను కూడా కరవడంతో గాయాలపాలై ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందినట్లు వైద్యాధికారి కృష్ణంరాజు తెలిపారు. గ్రామంలో ఒకేరోజు ఐదుగురిని పిచ్చి కుక్క కరవడంతో గ్రామస్థులు భయాందోళనకు గురయ్యారు. పంచాయతీ సిబ్బంది కుక్కని పట్టుకోవ డానికి ప్రయత్నించి విఫలమయ్యారు. గ్రామస్థులు బయటకు వెళ్ళడానికి భయపడిపోతు న్నారు. పంచాయతీ అధికారులు స్పందించి పిచ్చికుక్క బెడద వదలిం చాలని గ్రామంలో ఊర కుక్కలను పట్టించి దూరంగా విడిచి పెట్టాలని కోరుతున్నారు.

ఏలూరుపాడు గ్రామాన్ని అభివృద్ధి చేస్తా : రఘురామ

కాళ్ల/పాలకోడేరు, సెప్టెంబరు 20:కాళ్ల మండలం ఏలూరుపాడు గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటానని ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామకృష్ణరాజు తెలిపారు. కాళ్ల మండలం ఏలూరుపాడులో నూతనంగా నిర్మించిన రెండు బ్రిడ్జిలు, మార్కెట్ షెడ్లు, సచివాలయం భవనంతో పాటు పలు అభివృద్ధి పనులను శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామంలో ప్రధాన సమస్యగా ఉన్న తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. చేపలు, చికెన్, మటన్ షాపుల కోసం గ్రామానికి శివారులో షెడ్లు ఏర్పాటు చేయడం శుభపరిణామన్నారు. దేశ నాయకుల విగ్రహాలను అడ్డుపెట్టుకుని హిందూ దేవాలయాలపై దాడికి పాల్పడితే సంహించేది లేదని హెచ్చరించారు. సర్పంచ్ భూపతిరాజు జగ్గరాజు, ఎంపీటీసీ చిన్నారపు రాంబాబు, మాజీ సర్పంచ్ మంతెన అంజనేయ రాజు, వక్కపట్ల హరిబాబు, జీవీ నాగేశ్వరరావు, నిమ్మకాయల సాయికుమార్, మంతెన పెద నరసింహరాజు, మంతెన రవివర్మ తదితరులు పాల్గొన్నారు.

ఏఎస్.రావును ఆదర్శంగా తీసుకోవాలి

అణు శాస్త్రవేత్త మోగల్లు ముద్దుబిడ్డ అయ్యగారి సాంబశివరావును ప్రతీ ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు అన్నారు. సాంబశివరావు 110వ జయంతి సందర్భంగా పాలకోడేరు మండలం మోగల్లులో విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అర్బన్ మార్కెట్లతో మహిళలకు ఆదాయం : పులపర్తి

భీమవరం టౌన్, సెప్టెంబరు 20 :రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసే అర్బన్ మార్కెట్‌లతో స్వయం సహాయక సంఘ మహిళలకు నికర ఆదాయం సమకూరుతుందని ఎమ్మెల్యే పులపర్తి అంజిబాబు అన్నారు. శుక్రవారం పట్టణంలో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అర్బన్ మార్కెట్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి సీఎం చంద్రబాబు అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని, వాటిని వినియోగించుకోవాలని కోరారు. మెప్మా మిషన్ మేనేజర్ నానిబాబు మాట్లాడుతూ ప్రతి మునిసిపాలిటీలో మెప్మా అర్బన్ మార్కెట్‌లు ఏర్పాటు చేస్తారన్నారు. కోళ్ల నాగేశ్వరరావు, చెనమల్ల చంద్రశేఖర్ , సీవోలు సంతోషమ్మ, జయకృష్ణ, సత్యనారాయణ, పెద్దింట్లమ్మ, టీఎల్ఎఫ్ సభ్యులు, ఆర్పీలు, స్వయం సహాయక సభ్యులు పాల్గొన్నారు.

ఎర్రకాల్వ గండ్లు ఏడాదిలో పూడుస్తాం : బొలిశెట్టి

తాడేపల్లిగూడెం రూరల్, సెప్టెంబరు 20: వేలాది ఎకరాల పంటను నాశనం చేస్తున్న ఎర్రకాల్వ గండ్లు ఏడాదిలో పూడుస్తామని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ హామీ ఇచ్చారు. తాడేపల్లిగూడెం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పొనుకుమాటి శేషులత అధ్యక్షతన శుక్రవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సమస్యలపై అధికారులతో చర్చించారు. ప్రజాప్రతినిధులంతా ప్రజా సమస్యలపై దృష్టి సారించి గ్రామాల అభివృద్ధికి పాటుపడాలన్నారు. ఎమ్మెల్సీ వంకా రవీంద్రనాథ్, జడ్పీటీసీ ముత్యాల ఆంజనేయులు, ఎంపీడీవో విశ్వనాథ్, తహసీల్దార్ సునీల్ కుమార్, హౌసింగ్ డీఈ ప్రసాద్ సిబ్బంది పాల్గొన్నారు.

తప్పులు మాపై రుద్దడం విడ్డూరం : చైర్‌పర్సన్

నరసాపురం టౌన్, సెప్టెంబరు 20 :అన్న క్యాంటీన్ ప్రారంభ సమయంలో ప్రొటోకాల్ చూసుకోవాల్సిన బాధ్యత అధికార పార్టీదని, ఆ తప్పిదాన్ని మాపై రుద్దడం విడ్డురంగా ఉందని ఛైర్‌పర్సన్ వెంకటరమణ కౌంటర్ ఇచ్చారు. వీసీ నాగిని, కౌన్సిలర్ బొంతు రాజశేఖర్, మాజీ వీసీ షేక్ బుల్లిమస్తాన్‌తో కలిసి మునిసిపల్ కార్యాలయంలో శుక్రవారం ఆమె విలేకర్లతో మాట్లాడారు. ఎమ్మెల్యే నాయకర్ భాష కించపర్చే విధంగా ఉందని మండిపడ్డారు. తాము కూడా ప్రజల చేత ఎన్నుకోబడ్డామని, ఇంకా తాము పదవుల్లో ఉన్న విషయాన్ని ఎమ్మెల్యే గుర్తించాలన్నారు. పదవుల్లో ఉన్నం దున అధికారులు తమకు ప్రొటోకాల్ పాటిస్తారని, దాన్ని తప్పుపట్టి వైసీపీ ప్రజాప్రతినిధుల ఫ్లెక్సీలను చించడం సరికాదన్నారు. మాజీ వీసీ షేక్ బుల్లి మస్తాన్ మాట్లాడుతూ వైసీపీ వాళ్లు ఒళ్లు దగ్గరపెట్టుకోకపోతే తోలు తీస్తా మని ఎమ్మెల్యే పదే పదే ప్రస్తావించడం బాధాకరమన్నారు. ప్రజా ప్రతినిధులుగా ఉన్న మా పార్టీ వారికి నిబంధనల ప్రకారం ప్రొటోకాల్ ఇవ్వాల్సిందేన్నారు.

ఆటల పోటీలకు వంద మంది ఎంపిక

ఆకివీడురూరల్ సెప్టెంబరు 20 : సిద్దాపురంలో జరిగిన స్కూల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పోటీలలో వంద మంది విద్యార్థులు నియోజకవర్గస్థాయి పోటీలకు ఎంపికయ్యారని మండల స్థాయి సమన్వయకర్త మోహన్ తెలిపారు. ప్రభుత్వ ప్రైవేట్ విద్యా సంస్థల నుంచి సుమారు 500 మంది విద్యార్థులు పోటీలలో పాల్గొన్నట్లు తెలిపారు. ఈనెల 22, 23వ తేదీలలో శృంగవృక్షంలో జరిగే ఉండి నియోజకవర్గ స్థాయి పోటీలలో విద్యార్థులు పాల్గొంటారన్నారు. ఎంఈవో సీతారామయ్య, ఎస్ఎంసీ ఛైర్మన్ రఫీ, తిమ్మరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమస్యలను గ్రీవెన్స్‌కు తీసుకొస్తే పరిష్కారం

నరసాపురం, సెప్టెంబరు 20: రైల్వే ఉద్యోగులు, విశ్రాంతి ఉద్యోగులు తమ సమస్యల్ని స్నేహ హస్తం ప్రోగాం (గ్రీవెన్స్)కు తీసుకొస్తే తక్షణం వాటిని పరిష్కరిస్తామని విజయవాడ రైల్వే సీనియర్ డీపీవో ఆనంద్ అన్నారు. శుక్రవారం రైల్వేస్టేషన్‌లో ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలపై గ్రీవెన్స్ నిర్వహించారు. ఎస్ఎం మధుబాబు, అనిరూబ్, శివప్రసాద్, సాంబశివరావు, వెంకటేశ్వరావు పాల్గొన్నారు

22, 23 తేదీల్లో స్టాంపులు, నాణేల ప్రదర్శన

పాలకొల్లు అర్బన్, సెప్టెంబరు 20: స్థానిక లయన్స్ క్లబ్ భవనంలో యూత్ హాస్టల్స్ ఆధ్వర్యంలో ఈనెల 22, 23వ తేదీల్లో స్టాంపులు, నాణేల ప్రదర్శన ఏర్పాటు చేస్తున్నామని పాలకొల్లు యూనిట్ ఛైర్మన్ కారుమూరి సూర్య నారాయణ తెలిపారు. యూత్ హాస్టల్స్ ఇంటర్నేషనల్ సంస్థ ఏర్పడి 116 ఏళ్ళు, భారత దేశ శాఖ ఏర్పడి 77 ఏళ్ళు, పాలకొల్లు శాఖ ఏర్పడి 32 ఏళ్లైన సందర్భంగా ఈ ప్రదర్శన ఏర్పాటు చేస్తున్నామన్నారు.

సంక్షిప్త సమాచారం..

- **భీమవరం అర్బన్, సెప్టెంబరు 20 :** భీమవరం 15వ వార్డులో నిరాధరణకు గురై వృద్ధ దంపతులు డోకల నాగన్న, అప్పాయమ్మలకు మానవతా సేవా సంస్థ భీమవరం మండల శాఖ అధ్యక్షులు పెన్మెత్స రామ్మోహన వర్మ సౌజన్యంతో నిత్యావసర సరుకులు, వస్త్రాలు అందించారు.
- **మొగల్తూరు :** మొగల్తూరులో మాంసం వ్యాపారులకు కబేళా ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని కోనాయికోడు వద్ద గుర్తించినట్టు గ్రామ సర్పంచ్ పడవల మేరీ, ఉప సర్పంచ్ బి.నర్సింహరావులు తెలిపారు.
- **భీమవరంటౌన్:** త్వరలో నిర్మాణం కాబోతున్న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు నామకరణం చేయడం పట్ల అగ్రహారంలో అల్లూరి సీతారామరాజు యువజన సమాఖ్య పట్టణ ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు.
- **భీమవరంటౌన్ :** వృద్ధులకు బస్సులో నాలు సీట్లు కేటాయించాలని, ఇతర గుర్తింపు కార్డులతో పాటు సీనియర్ సిటిజన్స్ డిపార్ట్‌మెంట్ జారీచేసిన కార్డును కూడా అను మ తించాలని సీనియర్ సిటిజన్స్ ఫోరం ఫర్ బెటర్ సొసైటీ, భీమవరం సభ్యులు ఆర్టీసీ అధికారులకు వినతి పత్రాలు అందజేశారు.
- **గణపవరం :** సమాజంలో ప్రతీ ఒక్కరూ ఎయిడ్స్‌ను రూపుమాపేందుకు కృషి చేయాలని వరదరాజపురంలో శుక్రవారం జరిగిన హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై అవగాహన సదస్సులో గణపవరం ఎంపీహెచ్‌వో విల్సన్‌బాబు అన్నారు.
- **పెనుగొండ :** వార్డు సభ్యులందరూ సమష్టిగా పని చేసి ముందుకు సాగాలని శుక్రవారం పెనుగొండ పంచాయతీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు.
- **పాలకొల్లు అర్బన్ :** స్థానిక క్షీరా రామలింగేశ్వర స్వామి ఆలయంలో నాలుగో రోజు శుక్రవారం పారిశుధ్య వారోత్సవాలల్లో భాగంగా ఆలయ గోశాల వద్ద పిచ్చిమొక్కలు తొలగించి, చెత్త తీసి వేసి శుభ్రం చేశారు.
- **పాలకొల్లు రూరల్:** ప్రకృతి వ్యవసాయ విభాగం జిల్లా అధికారి వై. నూకరాజు ఆధ్వర్యంలో శుక్రవారం అరట్లకట్ట ఆర్‌బీకే భవనం వద్ద పురుగు మందుల వాడకంపై రైతులకు అవగాహన కల్పించారు.
- **పెనుగొండ :** బీజేపీ సంక్షేమ పథకాలు, పరిపాలన విధానం పట్ల ప్రజలు ఆకర్షితులై సభ్యత్వ నమోదుకు ముందుకు వస్తున్నారని సిద్ధాంతం గ్రామంలో నిర్వహించిన బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో బీజేపీ నాయకులు గుబ్బల కృష్ణ, రామకృష్ణ, రాధాకృష్ణ అన్నారు.
- **భీమవరంటౌన్ :** మన జీవన విధానంలో మనం ఆలోచించే ఆలోచనలు బట్టే జీవన విధానం ఉంటుందని ఉద్దరాజు ధర్మరాజు వర్ధంతి సందర్భంగా ఉద్దరాజు ఆనందరాజు ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేదం - జీవననాదం పై ఆధ్యాత్మిక ప్రవనంలో యావని వేంకట రామచంద్ర సోమయాజీ ఘనపాటి అన్నారు.
- **పాలకొల్లు అర్బన్ :** రాష్ట్రంలో వేద పాఠాలు నేర్చుకునే నిరుద్యోగ బ్రాహ్మణ యువకులకు నెలకు రూ. 3వేలు భృతిని ప్రభుత్వం ప్రకటించడం అభినందనీయమని నియోజకవర్గ బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ పెండ్యాల భవానీ అన్నారు.



ఎమ్మెల్యే రఘురామకు రూ.2,74,813 డీడీని అందిస్తున్న ఏలూరుపాడు జ్ఞానానంద విద్యార్థులు



కలెక్టర్‌కు రూ.3.50 లక్షల చెక్ అందిస్తున్న ఆచంట నియోజకవర్గ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్



తణుకులో ఎమ్మెల్యే ఆరిమిల్లికి విరాళం చెక్కు అందిస్తున్న బసవా రామకృష్ణ, తదితరులు



ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్‌కు విరాళాలు చెక్కు అందజేస్తున్న వైద్యులు

సీఎం సహాయ నిధికి విరాళాల వెల్లువ

కాళ్ళ, సెప్టెంబరు 20 : విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు చిన్నారులు సైతం ముందుకు రావడం అభినందనీయమని ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామకృష్ణరాజు అన్నారు. శుక్రవారం ఏలూరుపాడు విచ్చేసిన ఆయన గ్రామంలోని జ్ఞానానంద ఇంగ్లీష్ మీడియం స్కూల్‌ని సందర్శించారు. ఈ సందర్భంగా విజయవాడ వరద బాధితుల సహాయార్థం సేకరించిన రూ.2,74,813 డీడీని ఎమ్మెల్యేకు అందించారు. పాఠశాల యాజమాన్యం, విద్యార్థులను అభినందించారు. పాఠశాల ఛైర్మన్ దాట్ల విజయకుమారి, శ్రీనివాస రాజు, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

- భీమవరం టౌన్ : వరద బాధితుల సహాయార్థం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ బహుజన సమైక్య అధ్యక్షులు, సభ్యులు రూ.25,616 చెక్కును శుక్రవారం కలెక్టరే ట్‌లో కలెక్టర్ చదలవాడ నాగరాణిని కలిసి అందజేశారు. సమాఖ్య ఫౌండర్ అండ్ ఛైర్మన్ సోడదాసి గంగయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు గుడిసె అనిల్ కుమార్, కోశాధికారి గుర్రం వెంకటరత్నం, నియోజకవర్గ కార్యదర్శి కొండ రాజేష్ కుమార్, ఉపాధ్యక్షుడు కుతాడి నరసింహమూర్తి, లక్కాకుల అశోక్, బందీలా జార్జి, లింగంపల్లి మనోహర్, టి.ప్రసన్న కుమార్, తాళ్లూరి రాజ్‌కుమార్, బంటుమిల్లి జేమ్స్ ఉన్నారు.
- ఆచంట నియోజకవర్గం ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ (అపుస్మా పాఠశాలలు) విద్యార్థులు, ఉపాధ్యాయులు, మేనేజ్మెంట్ సేకరించిన విరాళం రూ.3లక్షల 50వేల డీడీని సీఎం సహాయ నిధికి జమ చేసేందుకు శుక్రవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ నాగరాణి కలిసి అందజేశారు. ఆచంట నియోజకవర్గ ప్రెసిడెంట్ జి.రవికుమార్, సెక్రటరీ కె.రవికుమార్, ట్రెజరర్ ఎం.రమేష్‌రెడ్డి, గౌరవ అధ్యక్షుడు పి.వెంకటరెడ్డి, ఈసీ మెంబర్స్ జి.కేశవ, డి.రమేష్, తేతలి సుబ్బారాయులరెడ్డి, జక్కం విజయ్, గుత్తుల వెంకటేశ్వరరావు, ముప్పిడి ప్రకాష్, కోణాల శ్రీనివాస్‌రెడ్డి, కొమ్ముల రామకృష్ణ ఉన్నారు.
- తాడేపల్లిగూడెం అర్బన్ : వరద బాధితుల సహాయార్థం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పిలుపు మేరకు శుక్రవారం జనసేన పార్టీ కార్యాలయంలో పలువురు విరాళాలు అందజేశారు. తాడేపల్లిగూడెం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు రూ 3,15,000, కొండ్రుప్రోలు జనసైనికులు రూ. 50 వేలు, నందమూరు సర్పంచ్ శనగన రాంబాబు రూ. 15వేలు విరాళంగా అందజేశారు.
- తణుకు : విజయవాడ వరద బాధితులకు తణుకు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీఎం సహాయ నిధికి సంఘ అధ్యక్షుడు బసవా రామకృష్ణ రూ.50 వేల చెక్కును ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణకు అందజేశారు. శుక్రవారం క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వాకర్సు సభ్యులతో కలసి అందించారు.

వరదబాధితులకు బియ్యం, నిత్యావసరాలు పంపిణీ



పశువుల దాణా అందజేస్తున్న ఎన్డీఏ నాయకులు

యలమంచిలి : మండలంలోని లక్ష్మీపాలెం, బాడవ, దొడ్డిపట్ల, అబ్బిరాజు పాలెం గ్రామాల్లో వరద బాధిత కుటుంబాలకు ప్రభుత్వ సాయంగా బియ్యం, నిత్యావసరాల పంపిణీ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఒక్కొక్క కుటుంబానికి 25 కేజీల బియ్యం, పామాయిల్, కేజీ కందిపప్పు, పంచదార, ఉల్లిపాయలు, బంగాళదుంపలు, పాడిరైతులకు పశువుల దాణాను ఎన్డీఏ నాయకులు అందజేశారు. టీడీపీ మండల అధ్యక్షుడు మామిడిశెట్టి పెద్దిరాజు, బోనం నాని, తాళ్లూరి సత్యశ్రీనివాస్, కడలి గోపి, అరుమిల్లి చిన్ని, బొప్పన హరికిషోర్, రాయి శ్రీనివాస్, బి. రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఫ్రైడే డ్రై డేని పరిశీలించిన డీఎంహెచ్‌వో

అత్తిలి, సెప్టెంబర్ 20 : అత్తిలి ఎంఎం స్కూల్ రోడ్‌లో నిర్వహించిన ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో డీఎంహెచ్‌వో డాక్టర్ డి.మహేశ్వరరావు పరిశీలించారు. డ్రెయిన్లలో ఎక్కువగా ప్లాస్టిక్ వ్యర్థాలు ఉండడం వల్ల మురుగునీటి పారుదలకు అంతరాయం ఏర్పడి, దోమల పుట్టుకకు స్థావరంగా మారినట్లు గమనించామన్నారు. డ్రెయిన్ డస్ట్ బిన్ కాదని, చెత్తను పంచాయతీ చెత్త సేకరణ వాహనాలకు మాత్రమే అందజేయాలన్నారు. జ్వరంతో బాధపడుతున్న ఇద్దరిని పరామర్శించి తగు సూచనలు చేశారు. పీహెచ్‌సీలలోని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్, హెల్త్ ఎక్సటెన్షన్ ఆఫీసర్స్ గృహ దర్శనాల ద్వారా ప్రజలకు ఫ్రైడే డ్రైడే కార్యక్రమం ప్రాధాన్యతను వివరించాలన్నారు. సబ్ యూనిట్ ఆఫీసర్ గుడిమెట్ల వెంకటేశ్వరరావు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పి. మురళీ పాల్గొన్నారు.

సీపీఎం రాష్ట్ర మహాసభలు వాయిదా

నరసాపురం, సెప్టెంబరు 20: సీపీఎం రాష్ట్ర మహాసభలు ఈనెల 22 నుంచి 24 వరకు పట్టణంలో జరగాల్సిన మహాసభలు వాయిదా వేశారని పార్టీ జిల్లా కార్యదర్శి బి.బలరాం తెలిపారు. శుక్రవారం మీరా గ్రంథాలయంలో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, మాజీ ఎమ్మెల్యే ఆర్ఎస్ మృతి చెందడం వల్ల పార్టీ సమావేశాలను వాయిదా వేసిందన్నారు. తిరిగి ఎప్పుడు నిర్వహించాలనేది త్వరలో ప్రకటిస్తామన్నారు. కవురు పెద్దిరాజు, ఎం.త్రిమూర్తులు, టి.సత్యనారాయణ, పి. నారాయణరావు, రామ్మోహన్‌రావు, జోగేశ్వరరావు పాల్గొన్నారు.

ఆక్వా కల్చర్ ఉన్నతికి పరిశోధనలు పెరగాలి

భీమవరం ఎడ్యుకేషన్, సెప్టెంబరు 20 : గోదావరి జిల్లాలో విస్తారంగా పెరుగుతున్న ఆక్వా కల్చర్ ఉన్నతికి ఆక్వా కల్చర్‌పై మరిన్ని పరిశోధనలు పెరగాలని తిరుపతి ఐఐటీ డైరెక్టర్ డాక్టర్ కేఎన్ సత్యనారాయణ సూచించారు. భీమవరం ఎస్ఆర్‌కేఆర్ ఇంజనీరింగ్ కళాశాల సివిల్ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన సెంటర్ ఫర్ సస్టైనబుల్ ఇన్లాండ్ ఆక్వా కల్చర్ కేంద్రాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ బీహెచ్‌వీఎస్ రామకృష్ణంరాజు, సివిల్ ఇంజనీరింగ్ హెడ్ డాక్టర్ ఏసీఎస్‌వీ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

ఘనంగా గణనాథుడి విగ్రహ ఊరేగింపు

పెంటపాడు, సెప్టెంబరు 20: పెంటపాడులో సింహ యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం గణనాథుడిని మేళతాళాలు, విచిత్ర వేషధారణల నడుమ ఘనంగా ఊరేగించారు. సర్పంచ్ తాడేపల్లి సూర్యకళ, కొవ్వూరి లక్ష్మణరెడ్డి, నల్లమిల్లి విజయానందరెడ్డి, కొనకళ్ళ హరినాథ్, ఉప సర్పంచ్ కె.ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెంలో అన్నసమారాధన



తాడేపల్లిగూడెం రూరల్ : తాడేపల్లిగూడెం బ్రహ్మానందరెడ్డి మార్కెట్‌లో వరసిద్ధి వినాయక చవితి ఉత్సవం ముగింపు సందర్భంగా మినీ లారీ ఓనర్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం భారీ అన్నసమారాధన నిర్వహించారు. సంఘ అధ్యక్షుడు నార్ని త్రిమూర్తులు, ఉపాధ్యక్షుడు నడింపల్లి సతీష్‌కుమార్, కార్యదర్శి జొన్నల సుబ్బారావు సభ్యులు పాల్గొన్నారు.

గ్రామాల్లో ఒడిశా బృందం పర్యటన

గణపవరం, సెప్టెంబరు 20: ఒడిశా మత్స్యశాఖ బృందం గణపవరం మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం పర్యటించింది. రైతులను, సాగు యాజమాన్య పద్ధతులను అడిగి తెలుసుకున్నారు. ఒడిశా మత్స్యశాఖ నుంచి నూతనంగా రిక్రూట్ కాబడిన 22 మంది సాంకేతిక సిబ్బంది గణపవరం మండలంలోని అర్ధవరం, కేశవరంలోని చేపలు, రొయ్యల చెరువుల్లో పట్టుబడులను పరిశీలించారు. మత్స్య శాఖ అభివృద్ధి అధికారి శివరామకృష్ణ, మత్స్య సహాయకులు షర్మీల, నాగేంద్ర, రైతులు అద్దేపల్లి వాసురాజు, పాతపాటి సీతారామరాజు, రమేష్‌రాజు, దండు రామచంద్రరాజు తదితరులు ఒడిశా బృందానికి సాగు పద్ధతులు వివరించారు.

ఎనిమిదేళ్ల చిన్నారి భగవద్గీత పారాయణం

గణపవరం, సెప్టెంబరు 20: గణపవరంలోని శ్రీకృష్ణ ఆలయంలోని భీమవరానికి చెందిన ఎనిమిదేళ్ల చిన్నారి బొలిశెట్టి చేతన భగవద్గీత పారాయణం నిర్వహించింది. 100కు పైగా భగవద్గీత పారాయణం చేసిన చిన్నారిని యాదవ సంఘం జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు దొరసానమ్మ ఘనంగా సత్కరించారు. యాదవ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు భైరబోయిన మల్యాద్రి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

బాలలు, మహిళా సంరక్షణ చట్టాలు అమలు చేయాలి

భీమవరంటౌన్, సెప్టెంబరు 20 : బాలలు, మహిళల సంరక్షణ చట్టాలను అమలు చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ ఛైర్మన్ డాక్టరు కేశల అప్పారావు అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లో జిల్లాస్థాయి బాలల, మహిళల సంరక్షణ చట్టాలను కట్టుదిట్టంగా అమలు, తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత జిల్లా అధికారులతో కలసి రాష్ట్ర బాల హక్కుల కమిషన్ ఛైర్మన్ కేశల అప్పారావు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ యువత చదువుతో పాటు చెడు వ్యసనాలు అలవాటు పడుతున్నారని, ఇది చాలా దురదృష్టకరం అన్నారు. ఎక్కడైనా బాల్యవివాహాలు సంబంధించి సమాచారం ఉంటే చైల్డ్ హెల్ప్‌లైన్‌కి వివరాలు తెలపాలని, వారి పేర్లను గోప్యంగా ఉంచాలని వారికి ప్రోత్సాహక బహుమతులు ఇవ్వాలన్నారు. అనంతరం ఆయనను పలు శాఖల అధికారులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర బాలల హక్కు కమిషన్ సభ్యులు డాక్టర్ జె.రాజేంద్ర ప్రసాద్, సీహెచ్. వెంకటపతిరాజు, బి.సుజాతారాణి, ఆర్.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన మండల స్థాయి స్కూల్ గేమ్స్

అత్తిలి, సెప్టెంబరు 20: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల ఎంపికలు అత్తిలి ప్రభుత్వ హైస్కూలులో మండల సమన్వయకర్త సోమయాజులు, పీడీల ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించారు. 500 మంది బాల బాలికలు పాల్గొన్నారు. విజేతలు ఈనెల 23, 24 తేదీలలో తణుకు నియోజకవర్గ స్థాయి ఆటల పోటీలలో పాల్గొంటారు. అండర్-14 బాలుర విభాగం ఖోఖోలో అత్తిలి, వాలీబాల్‌లో ఆరవల్లి, కబడ్డీలో బల్లిపాడు, యోగాలో కొమ్మర విజేతలుగా నిలిచాయి. అండర్-17 బాలుర విభాగంలో వాలీబాల్‌లో ఆరవల్లి, కబడ్డీలో బల్లిపాడు, ఖోఖోలో అత్తిలి, యోగాలో కొమ్మర, చెస్‌లో అత్తిలి విజేతలుగా నిలిచారు. బాలికల విభాగంలో యోగాలో ఆరవల్లి, ఖోఖోలో అత్తిలి బాలికల పాఠశాల, కబడ్డీలో అత్తిలి బాలికల పాఠశాల విజేతలుగా నిలిచారు.

గోతుల రోడ్డు.. తిరగబడిన ట్రాక్టర్

తణుకు, సెప్టెంబరు 20:తణుకు ఆర్టీసీ బస్టాండుకు వెళ్ళే రోడ్డు గోతులమయంగా ఉంది. బస్టాండుకు వెళ్ళే రెండు వైపులా సర్వీసు రోడ్లు గోతులతో ఉన్నాయి. శుక్రవారం ఉదయం అదే రోడ్డులో పైడిపర్రు వైపు వెళుతున్న ఇసుక లారీ గోతిలో పడి ఇసుకతో సహా పడిపోయింది. ఆ ప్రాంతంలో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు గోతులు పూడ్చాలని ప్రయాణికులు, వాహనదారులు కోరుతున్నారు.

మొక్కలు నాటుదాం.. పచ్చదనాన్ని పెంచుదాం



పాములపర్రులో మొక్క నాటిన కలెక్టర్, ఎమ్మెల్యే

నరసాపురం టౌన్/మొగల్తూరు, సెప్టెంబరు 20: పచ్చదనంతోనే సంపూర్ణ ఆరోగ్యమని, ప్రతి ఒక్కరూ మొక్కలు విధిగా నాటాలని ఎమ్మెల్యే నాయకర్, శాసన మండలి మాజీ ఛైర్మన్ షరీఫ్ అన్నారు. శుక్రవారం నరసాపురం మండలం పీచుపాలెం హైస్కూల్ వద్ద స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. టీడీపీ ఇన్‌చార్జి పొత్తూరి రామరాజు, కమిషనర్ అంజయ్య, కౌన్సిలర్లు పాల్గొన్నా రు. మొగల్తూరు మండలంలోని అన్ని గ్రామాల్లో సర్పంచ్‌లు, వార్డు సభ్యులు మొక్కలు నాటారు. మండల గ్రామీణ విస్తరణాధికారి నవీన్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

'ఉండి'ని మోడల్‌గా తీర్చిదిద్దుతాం : ఎమ్మెల్యే రఘురామ

ఉండి : జిల్లాలో పంట కాల్వలు, డ్రెయిన్ల ఆక్రమణలకు గురికావడం.. వాటి పక్కనే చెత్తకుప్పలు వేయడం వంటివి సరికాదని కలెక్టరు చదలవాడ నాగరాణి అన్నారు. శుక్రవారం ఉండిలో స్వచ్ఛతా హీ సేవ, ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాలను సంయుక్తంగా నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే రఘురామ, ఇరిగేషన్, రెవెన్యూ అధికారుల చర్యలు కారణంగా పరిస్థితి చక్కబడిందన్నారు. అనంతరం ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు మాట్లాడుతూ కాటన్ దొర 170 ఏళ్ల క్రితం కెనాల్ సిస్టమ్‌ను ప్లాన్ చేశారని, కాల్వల వెంబడి ఆక్రమిస్తే సహించేది లేదన్నారు. పాములపర్రు పంట కాల్వ వెంబడి మొక్కలను నాటడం జరిగిందన్నారు. జనసేన ఇన్‌చార్జి జుత్తుగ నాగరాజు, టీడీపీ మండల అధ్యక్షుడు కరిమెరక నాగరాజు, సర్పంచ్ కమతం సౌజన్య, తదితరులు పాల్గొన్నారు. త్వరలో ఉండిలో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేస్తామన్నారు.

- పెనుగొండ : పెనుగొండ మండలం వడలి గ్రామంలో సర్పంచ్ కాసాని విజయలక్ష్మి ఆధ్వర్యంలో మొక్కలు నాటి ప్రతిజ్ఞ చేయించారు. వైస్ ప్రెసిడెంట్ వలపన నరేష్, మేకా శివయ్య, కూటమి నాయకులు పాల్గొన్నారు.
- తణుకు/ఇరగవరం/అత్తిలి : తణుకు ఎస్కేఎస్డీ మహిళా కళాశాలలో ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ విభాగాల ఆధ్వర్యంలో మున్సిపల్ పారిశుధ్య కార్మికులతో కలసి పరిసరాలు-పరిశుభ్రత ప్రాముఖ్యతపై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఇరగవరం ఎంపీడీవో ఎ.శ్రీనివాసు అన్నారు. శుక్రవారం ఇరగవరం ఉన్నత పాఠశాలలో, అత్తిలి మండలం బల్లిపాడులో సచివాలయ కార్యదర్శి పి. మనోజ్‌కుమార్ అధ్యక్షతన స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం నిర్వహించి మొక్కలు నాటారు. గోపిశెట్టి రామకృష్ణ, అధికారులు పాల్గొన్నారు.
- పెంటపాడు : పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ టీఎస్ఎన్ ప్రసాద్ అన్నారు. పెంటపాడు డీఆర్ గోయెంకా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలపై కళాకారులు పాటలు, నాటికలు, గేయాల ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు.

బోటనీ లెక్చరర్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

ఆచంట, సెప్టెంబరు 20 : ఆచంట ఎంవీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వృక్ష శాస్త్రం (బోటని) బోధించడానికి గెస్ట్ లెక్చరర్ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ ఎన్. శ్రీదేవి తెలిపారు. ఈనెల 21లోపు అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని సంబంధిత సబ్జెక్టులలో కనీసం 80 శాతం మార్కులు కలిగి ఉండాలని, ఎంపికైన వారికి నెలకు రూ.10 వేలు గౌరవ వేతనం చెల్లిస్తామన్నారు.

దిగమర్రు వీఆర్‌వో బళ్ళ రాజు మృతి

పాలకొల్లు రూరల్, సెప్టెంబర 20 :దిగమర్రు గ్రామ వీఆర్‌వోగా పని చేస్తున్న బళ్ళ రాజు (55) పాలకొల్లులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో కిడ్నీ సమస్యతో చికిత్స పొందుతూ శుక్రవారం మరణించారు. వీఆర్‌వో రాజుకు భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు. ఆయన మృతికి గ్రామ సర్పంచ్ రాపాక నగేష్ కరుణాకర్, పంచాయతీ కార్యదర్శి రాజా, తహసీల్దార్ వై.దుర్గాకిషోర్, వీఆర్‌వోల సంఘం అధ్యక్షుడు సునీల్, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది సంతాపం తెలిపారు.

పేద విద్యార్థికి లయన్స్ క్లబ్ సాయం

ఉండి సెప్టెంబరు 20 : పేద విద్యార్థి ఉన్నత చదువు నిమిత్తం రూ.58 వేలు అందించడం అభినందనీయం అని లయన్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు సత్తి బ్రహ్మారెడ్డి, ముదునూరి శివరామరాజు అన్నారు. శుక్రవారం ఉండిలో దాత మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ సాగిరాజు సాంబశివరాజు, సూర్యకుమారి దంపతులు, వేగేశ్న మహేష్-సీలిమ, పెన్మెత్స దిలీప్-సింధు, వేగేశ్న అనంతలక్ష్మి పేద విద్యార్థి చదువు నిమిత్తం రూ.58 వేలు వాడపల్లి అభినయవర్మకు ఆర్థిక సాయం అందించారు. దాతలను లయన్స్ క్లబ్ సభ్యులు అభినందించారు. గాదిరాజు వెంకటేశ్వరరాజు, బుద్ధరాజు వెంకట సుబ్బరాజు, నరసరాజు, హరినాథ్‌రాజు, సీతారామరాజు తదితరులు పాల్గొన్నారు.

ఏఎస్ఎన్ఎం డిగ్రీ కాలేజీ ఎన్ఎస్ఎస్ సేవలు

పాలకొల్లు అర్బన్, సెప్టెంబరు 20 : స్థానిక ఏఎస్ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ యూనిట్లు 1, 2 సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. స్వచ్ఛత క్యాంపెయిన్ 4.0లో భాగంగా అడవిపాలెంలో పరిశుభ్రత కార్యక్రమం చేపట్టారు. రోడ్లపక్క పిచ్చిమొక్కలు తొలగించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఎం.రామకృష్ణ, డాక్టర్ వి.విజయలక్ష్మి, ఎస్.పద్మలత, పి.శ్రీనివాసరావు, పి.జోస్నశ్రీ, డి.హెప్సిరాణి, వాలంటీర్లు పాల్గొన్నారు.







పాలకొల్లులో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ అంగర | పెనుగొండ కార్యక్రమంలో ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ, తదితరులు | తణుకు సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ

కూటమి వంద రోజుల పాలన అద్భుతం

మాజీ ఎమ్మెల్సీ అంగర.. వాడవాడలా 'ఇది మంచి ప్రభుత్వం'

పాలకొల్లు టౌన్, సెప్టెంబరు 20 : రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం వంద రోజుల పాలన అద్భుతమని, ప్రజలు సంతృప్తి చెందారని మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ అన్నారు. పాలకొల్లు పట్టణంలోని బంగారు వారి చెర్వుగట్టు ప్రాంతంలో శుక్రవారం జరిగిన 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అవ్వాతాతలకు పెంచిన పెన్షన్ పథకం, అన్న క్యాంటీన్లు, మెగా డీఎస్సీ, ల్యాండ్ టైటలింగ్ యాక్టు రద్దు వంటి పథకాలను అమలు చేసిందన్నారు. పాలకొల్లు నియోజకవర్గంలో మంత్రి నిమ్మల వంద రోజుల పాలనలో అనేక అభివృద్ధి పనులు జరిగాయన్నారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పెచ్చెట్టి బాబు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు జీవీ, టీడీపీ బీసీసెల్ జిల్లా అధ్యక్షుడు కర్నేన గౌరునాయుడు, టీడీపీ రాష్ట్ర మహిళాధ్యక్షురాలు కర్నేన రోజారమణి, జనసేన జిల్లా కార్యదర్శి బోనం చినబాబు, జక్కంపూడి కుమార్, మున్సిపల్ కమిషనర్ బి.విజయసారధి పాల్గొన్నారు.

- పెంటపాడు : సర్పంచ్, ఎంపీటీసీలను ఇళ్లకే పరిమితం చేసి ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేసిన ఘనత వైసీపీ ప్రభుత్వానిదని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ విమర్శించారు. 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ముదునూరులో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వలవల బాబ్జి, బీజేపీ కన్వీనర్ ఈతకోట తాతాజీతో కలసి నూతనంగా నిర్మించిన రహదారులను ఎమ్మెల్యే ప్రారంభించారు. వలవల బాబ్జి మాట్లాడుతూ కూటమి హయాంలో రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు తీస్తోందన్నారు. ఎంపీపీ దాసరి హైమవతి, సర్పంచ్ భావన ధాన్యలక్ష్మి, కూటమి అధ్యక్షులు కిలపర్తి వెంకట్రావు, పుల్లా బాబి, దత్తుప్రసాద్, డీసీసీబీ మాజీ డైరెక్టర్ దాసరి అప్పన్న, సొసైటీ మాజీ ఛైర్మన్ బోరాడ శ్రీనివాస్, బుద్దన నారాయణ తదితరులు పాల్గొన్నారు.
- తణుకు : ప్రజలను తిట్టడానికే వైసీపీ ఐదేళ్ల పాలనలో ప్రాధాన్యత ఇచ్చిందని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. శుక్రవారం కూటమి ప్రభుత్వం వచ్చి వంద రోజులు పూర్తయిన సందర్భంగా 'ఇది మంచి ప్రభుత్వం'లో భాగంగా పట్టణంలోని 3,4వ వార్డుల్లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మంత్రి కారుమూరి అవినీతి పాలన సాగించారన్నారు. రానున్న రోజుల్లో ప్రతి ఇంటికి వచ్చి సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారు. మున్సిపల్ కమిషనర్ రామ్‌కుమార్, టీడీపీ, జన సేన, బీజేపీ నాయకులు డాక్టర్ దొమ్మేటి వెంకట సుధాకర్, కలగర వెంకటకృష్ణ, బసవా రామకృష్ణ, వావిలాల సరళాదేవి, గుబ్బల శ్రీనివాసు, తదితరులు పాల్గొన్నారు.
- పాలకోడేరు : రాష్ట్రం సంక్షోభంలో ఉన్నప్పటికి ప్రజల అభివృద్ధే ధ్యేయంగా సంక్షేమ పథకాలు అందించి అభివృద్ధికి బాటలు వేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదర్శ ప్రాయుడని సర్పంచ్ గొట్టుముక్కల శివాజీరాజు, కూటమి నాయకులు ఇంజేటి వెంకటేశ్వరరావు, బోడి పెద్దిరాజు అన్నారు. గొరగనమూడిలో ఇది మంచి ప్రభుత్వం వంద రోజుల ఘనత సాధించినందుకు గ్రామంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఇంజేటి వెంకటేశ్వర్లు, ఇల్లా సత్యనారాయణ, పంపన లక్ష్మణ్, దేనబోయిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.
- పెనుగొండ/ఆచంట : ఇది మంచి ప్రభుత్వం అంటూ పెనుగొండ మండలం వడలి గ్రామంలో కూటమి ప్రభుత్వం వంద రోజులు పూర్తిచేసుకున్న సందరభంగా సంబంధిత కరపత్రాలతో టీడీపీ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఆచంట పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ కోట సరోజిని అధ్యక్షతన ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్‌తోపాటు మండల ప్రత్యేకాధికారి పిచ్చియ్య ఎంపీడీవో నరసింహప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆరు నెలల్లో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తాం : పితాని

పెనుగొండ : అప్పు చేయకుండా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు నడుపుతున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని ఆరు నెలల్లో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసి తీరుతామని ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. పెనుగొండ పంచాయతీ వద్ద ఇది మంచి ప్రభుత్వం అనే లోగోను ఆవిష్కరించారు. ప్రజల నుంచి పలు ఫిర్యాదులు స్వీకరించి ప్రతిజ్ఞ చేశారు. మాజీ ఎమ్మెల్సీ మల్లుల లక్ష్మీనారాయణ, వైద్యులు కలిదిండి రామచంద్రరాజు, సర్పంచ్ నక్కా శ్యామలా సోనిశాస్త్రి, వెలిచేటి బాబూరాజేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.